
B9 NEWS
నిజం - మా ఇజం

మన.. ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం...



PUBLISHED FROM: Telangana & Andhrapradesh | సంపుటి : 01 | సంచిక : 274 | సోమవారం | 02-11-2026 | ఎడిటర్ : పులిజ్వాల చంద్రకాంత్ | పేజీలు : 08 | వెల : 05/-



ఫోన్ ట్యాపింగ్ కేసు..

హరీశ్‌రావుపై కొత్త ఎఫ్ఐఆర్

హైకోర్టు ఆదేశాలతో సిద్దిపేటలో నమోదు

ఏ1గా హరీశ్, ఏ2గా టాస్క్‌ఫోర్స్ మాజీ బాస్ రాధాకిషన్‌రావు

మన ప్రజాపక్షం,హైదరాబాద్

ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో బీఆర్ఎస్ నేత, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావుతోపాటు టాస్క్‌ఫోర్స్ మాజీ డీసీపీ రాధాకిషన్‌రావులపై సిద్దిపేట పోలీసులు కేసు నమోదు చేశారు. గతంలో పంజాగుట్ట పోలీసుస్టేషన్‌లో నమోదైన ఓ కేసు విషయంలో హైకోర్టు ఆదేశాల మేరకు సిద్దిపేట పోలీసులు కొత్త ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. సిద్దిపేటకు చెందిన చక్రధర్‌గౌడ్ అనే వ్యాపారి ఫిర్యాదు ఆధారంగా ఎఫ్ఐఆర్‌లో ఏ1గా హరీశ్‌రావు, ఏ2గా రాధాకిషన్‌రావును పేర్కొన్నారు. నిజానికి, తన ఫోన్లు ట్యాప్ చేసి బెదింపులకు పాల్పడుతున్నారంటూ హరీశ్‌రావు తదితరులపై చక్రధర్‌గౌడ్ 2024 డిసెంబరు 1న పంజాగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేయగా.. హరీశ్‌రావు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. విషయం

తలచుకుంటే 10 నిమిషాల్లో అణు కేంద్రాల ధ్వంసం

ఢిల్లీలో ఇండియా కూటమి నిరసన

ప్రధాని మోదీని రావణుడితో పోల్చిన సీఎం రేవంత్ రెడ్డి



- మోదీపై రేవంత్ రెడ్డి విమర్శలు
- తెలంగాణ కాంగ్రెస్ కార్యకర్తలను వానరసేనగా అభివర్ణించిన సీఎం
- ఓట్ల తొలగింపు ద్వారా బీజేపీ అధికారంలోకి రావాలని చూస్తోందని ఆరోపణ
- దేశవ్యాప్తంగా 13.5 కోట్ల ఓట్లను తొలగించారని వెల్లడి
- రేవంత్ వ్యాఖ్యలు అవమానకరం అంటూ బీజేపీ ఎదురుదాడి

మన ప్రజాపక్షం,ఢిల్లీ

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మోదీని రావణుడితో పోల్చారు. ఢిల్లీలో ఇండియా కూటమి ఆధ్వర్యంలో జరుగుతున్న 'ఛలో ఢిల్లీ' నిరసన ర్యాలీ సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. అదే సమయంలో, తెలంగాణ నుంచి ఢిల్లీ వచ్చిన కాంగ్రెస్ కార్యకర్తలను 'వానర సేన'గా అభివర్ణించారు.ఆదివారం న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ రామాయణాన్ని ఉటంకించారు. "శ్రీలంకలో రావణుడిని ఓడించడానికి రాముడికి సహాయం చేయడానికి వానర సేన ఎలా తరలివెళ్లిందో, అదేవిధంగా రావణుడి లాంటి మోదీని ఓడించడానికి తెలంగాణ నుంచి మా వానర సేన ఢిల్లీకి వచ్చింది" అని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వంపై రేవంత్ రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. స్పెషల్ ఇంటెన్సివ్



ఈసారి మాపై దాడి చేస్తే, ప్రపంచంలో ఎక్కడైనా

ప్రతిదాడి చేస్తాం

మొజ్తబా ఖమేనీ తీవ్ర హెచ్చరిక

- అమెరికా, ఇజ్రాయెల్ దాడులపై ఇరాన్ స్పందన
- భౌగోళిక పరిమితులు లేకుండా బదులిస్తామన్న సుప్రీం లీడర్ ఖొమైనీ
- సర్వసన్నద్ధంగా ఉండాలని సైనిక దళాలకు ఆదేశాలు
- ఒకవైపు దౌత్య చర్చలు, మరోవైపు యుద్ధ హెచ్చరికలతో ఉద్రిక్తత
- ఇరాన్ అణు కేంద్రాలపై దాడి చేయగలమన్న అమెరికా అధ్యక్షుడు ట్రంప్

మన ప్రజాపక్షం,ఇరాన్

అంతర్జాతీయ ఉద్రిక్తతల నడుమ ఇరాన్ సంచలన హెచ్చరికలు జారీ చేసింది. తమ దేశంపై అమెరికా లేదా ఇజ్రాయెల్ మళ్లీ దాడికి పాల్పడితే, ఎలాంటి భౌగోళిక పరిమితులు లేకుండా తక్షణమే, శక్తిమంతంగా బదులిస్తామని స్పష్టం చేసింది. ప్రపంచంలో ఎక్కడైనా దాడి చేస్తామని హెచ్చరించింది. ఈ మేరకు సర్వసన్నద్ధంగా ఉండాలని ఇరాన్ సుప్రీం లీడర్ మొజ్తబా ఖమేనీ దేశ సాయుధ దళాలను ఆదేశించారు.ప్రస్తుత వివాదం మొదలైన తర్వాత తొలిసారిగా దేశంలోని ముగ్గురు ఉన్నత సైనిక కమాండర్లతో మొజ్తబా ఖమేనీ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన కీలక ఆదేశాలు జారీ

అవగాహనతోనే సైబర్ నేరాలకు చెక్

నేడే అమిత్ షా పాదయాత్ర

ఏర్పాట్లను పరిశీలించిన కిషన్‌రెడ్డి, రాంచందర్‌రావు

రాహుల్ గాంధీకి నాయకత్వ లక్షణాలు లేవు: ఈటల



మన ప్రజాపక్షం,హైదరాబాద్

: కేంద్ర హోం మంత్రి అమిత్ షా సోమవారం హైదరాబాద్‌లో నిర్వహించనున్న మహాపాదయాత్రకు బీజేపీ రాష్ట్ర నాయకత్వం ఏర్పాట్లు పూర్తిచేసింది. 'ప్రజాస్వామ్యాన్ని కాపాడండి.. అరాచకాన్ని అరికట్టండి' నినాదంతో బషీర్‌బాగ్‌లోని బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహం నుంచి ఎంజే మార్కెట్ వరకు ఈ పాదయాత్ర సాగనుంది. మధ్యాహ్నం 3 గంటలకు మొదలై సాయంత్రం 6 గంటలకు ముగియనుంది. అమిత్ షాతోపాటు కేంద్ర మంత్రులు జీ కిషన్‌రెడ్డి, బండి సంజయ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు, పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొంటారని బీజేపీ ముఖ్య అధికార ప్రతినిధి ఎన్‌వీ సుభాష్ తెలిపారు. పాదయాత్ర మార్గాన్ని, ఏర్పాట్లను రాంచందర్‌రావు, కిషన్‌రెడ్డి

రాహుల్.. మీరెప్పటికీ ప్రధాని కాలేరు!

- జీవితాంతం మాక్ పార్లమెంటులోనే!!
- ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపై అమిత్ షా ధ్వజం
- విదేశీ శక్తుల ఆదేశాలతోనే ఇండి కూటమి ర్యాలీ
- ఓట్ల చోరీపై ప్రత్యేక సమావేశాల్లో చర్చించండి
- విపక్ష నేతలకు కేంద్ర హోం మంత్రి సవాల్
- ఢిల్లీ, రోహతక్, సిమ్లాలో బీజేపీ పోటాపోటీ ర్యాలీలు



మన ప్రజాపక్షం,ఢిల్లీ

కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్‌గాంధీ ఎప్పటికీ ప్రధాని కాలేరని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా అన్నారు. ఆయన జీవితాంతం మాక్ పార్లమెంటులోనే ఉంటారని ఎద్దేవాచేశారు. 1984లో ఇదే రోజు సిక్కులపై దమనకాండ జరిగిందని.. దానిని విస్మరించి వారి మనోభావాలను దెబ్బతీసే విధంగా ఢిల్లీలో ఇండి కూటమి ర్యాలీ చేపట్టడంపై మండిపడ్డారు. రాంలీలా మైదాన్‌లో విపక్షాల ర్యాలీకి పోటీగా ఢిల్లీ, రోహతక్, సిమ్లా సహా పలు చోట్ల బీజేపీ భారీ ర్యాలీలు నిర్వహించింది. ఆదివారం చండీగఢ్ పోలీసు శాఖ 60వ వ్యవస్థాపక దినోత్సవ సభలో అమిత్‌షా ప్రసంగించారు. విదేశీ శక్తుల ఆదేశాలతోనే రాహుల్ రామ్‌లీలా మైదాన్ ర్యాలీ చేపట్టారని ఆరోపించారు. గత మూడు దఫాలుగా లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్

ఏపీకి మరో తుపాను ముప్పు..

ఢిల్లీ పర్యటన రద్దు చేసుకున్న సీఎం చంద్రబాబు

- బంగాళాఖాతంలో తుపానుగా మారిన వాయుగుండం
- రేపటికి తీవ్ర తుపానుగా మారుతుందంటున్న వాతావరణ నివేదికలు
- బాపట్ల వద్ద తీరం చేరే అవకాశం
- అధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష
- ముందస్తు చర్యలపై కీలక ఆదేశాలు



మన ప్రజాపక్షం,అమరావతి

ఆంధ్రప్రదేశ్‌ను మరో తుపాను గండం వెంటాడుతోంది. బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం తుపానుగా మారింది. ఇది తీవ్ర తుపానుగా మారే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించడంతో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. ఈ విపత్కర పరిస్థితుల నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు రేపటి ఢిల్లీ పర్యటనను రద్దు చేసుకున్నారు. ఆయన ఉన్నతాధికారులతో అత్యవసర సమీక్షా సమావేశం నిర్వహించి, తుపానును ఎదుర్కొనేందుకు

'జ్ఞానేశ్ కుమార్ తర్వాత మీ వంతే మోదీజీ'..

ఢిల్లీ సభలో రాహుల్ గాంధీ హెచ్చరిక!

- జ్ఞానేశ్ కుమార్‌ను తొలగించి జైలుకు పంపిస్తామన్న రాహుల్
- 'ఆయన తర్వాత మీ వంతే' అంటూ ప్రధానికి హెచ్చరిక
- 2024 ఎన్నికల్లో ఓట్ల చోరీ జరిగిందని ఆరోపణ
- 15 శాతం ఓటర్ల పేర్లు తొలగించారని వ్యాఖ్య
- దేశ సంపద కొంత మంది చేతుల్లోనే ఉందని విమర్శ



మన ప్రజాపక్షం,ఢిల్లీ

ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌పై కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు

All are Continues Second Page

ఢిల్లీలో ఇండియా
కూటమి నిరసన

మొదటి పేజీ తరువాయి

రివిజన్ (ఎస్ఐఆర్) పేరుతో ఓటర్ల జాబితా నుంచి పేదల ఓట్లను తొలగించి, బీజేపీ మళ్లీ అధికారంలోకి రావాలని కుట్ర చేస్తోందని ఆరోపించారు. ఇప్పటికే దేశవ్యాప్తంగా సుమారు 13.5 కోట్ల ఓట్లను తొలగించారని, ఈ సంఖ్య 20 కోట్లకు చేరే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా దళితులు, ఆదివాసీలు, మైనారిటీలు, మహిళల ఓట్లను లక్ష్యంగా చేసుకున్నారని ఆయన విమర్శించారు.కులం, మతం, భాష, ప్రాంతాల పేరుతో ప్రజలను విడదీసి మోదీ మూడోసారి అధికారం చేపట్టారని, ఈ వర్గాలపై ఆయన కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని రేవంత్ దుయ్యబట్టారు.కాగా, రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై బీజేపీ తీవ్రంగా స్పందించింది. ఆ వ్యాఖ్యలను 'అవమానకరమైనవి'గా ఖండించింది. ప్రజలను విభజించడం కాంగ్రెస్ డీఎన్ఏలోనే ఉందని, వారి చరిత్ర అంతా ఇదేనని ఆ పార్టీ ఎదురుదాడి చేసింది.

ఫోన్ ట్యాపింగ్ కేసు..
హరీశ్‌రావుపై కొత్త ఎఫ్ఐఆర్

మొదటి పేజీ తరువాయి

హైకోర్టు నుంచి సుప్రీం కోర్టు వరకు వెళ్లింది.అయితే, మరణించిన రైతు కుటుంబాలను ఆదుకోవడం, ఆర్థిక సాయం చేస్తుండడంతో ప్రజల్లో తనకు మద్దతు పెరుగుతుండగా హరీశ్ రావు తదితరులు తనను బెదిరింపులకు గురి చేశారని చక్రధర్‌గౌడ్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. హరీశ్ నాటి టాస్క్‌ఫోర్స్ డీసీపీ రాధాకిషన్ రావును అడ్డం పెట్టుకుని తనని భయభ్రాంతులకు గురి చేసి తప్పుడు కేసులు పెట్టించారని ఆరోపించారు. ఈ కేసుల్లో బెయిల్ తీసుకుని బయటకు వచ్చిన తర్వాత కేసు నమోదు చేయాలని పలుమార్లు పోలీసులను కోరినా పట్టించుకోలేదని తెలిపారు.హరీశ్‌రావు తదితరుల ఆదేశాల మేరకు తనతోపాటు తన భార్య ఫోన్లు ట్యాపింగ్ చేశారని, యాపిల్ సంస్థ నుంచి తమకు హెచ్చరిక సందేశాలు వచ్చాయని పేర్కొన్నారు. ఈ మేరకు చక్రధర్ గౌడ్ హైకోర్టును ఆశ్రయించగా.. సదరు కేసును పంజాగుట్ట నుంచి సిద్దిపేటకు బదిలీ చేసి కొత్త ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని హైకోర్టు ఆదేశించింది. ఈ మేరకు కేసు బదిలీ అవ్వగా.. సిద్దిపేట పోలీసులు సెక్షన్ 120బీ, 386, 409, 506, 419, 420, 467, 406 రెడ్‌విత్ 34 ఐపీసీతో పాటు 66 డీ ఐటీ యాక్ట్ 2000 కింద హరీశ్ తదితరులపై కేసు నమోదు చేశారు. పంజాగుట్టలో హరీశ్ తదితరులపై పెట్టిన సెక్షన్లకు అదనంగా పలు సెక్షన్లు జోడించారు.

నేడే అమిత్ షా పాదయాత్ర

మొదటి పేజీ తరువాయి

ఆదివారం రాత్రి పరిశీలించారు.ఇదిలా ఉండగా, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి నాయకత్వ లక్షణాలు లేవని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ విమర్శించారు. రాజ్యాంగాన్ని కాపాడాలంటూ కాంగ్రెస్ విచిత్రమైన నాటకమాడుతోందన్నారు. భారతజాతి ఆత్మగౌరవాన్ని, కీర్తిని విదేశాల్లో పలచన చేసేందుకు ప్రయత్నిస్తూ ప్రజాస్వామ్య వ్యవస్థలపైకాంగ్రెస్ దాడులు చేస్తోందని ఆరోపించారు. ఆదివారం జీడిమెట్లలోని పార్టీ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. సర్ ప్రక్రియ బీజేపీ మొదలుపెట్టింది కాదని, ఇప్పటివరకు 13సార్లు సర్ జరిగిందన్నారు. రాహుల్ గాంధీకి నాయకత్వం వహించే సత్తా లేదని, విదేశాల ఫండింగ్‌తో మీడియాను, సోషల్ మీడియాను మేనేజ్ చేస్తూ ప్రజాస్వామ్యాన్ని విచ్ఛినం చేయాలని చూస్తున్నారని ఆరోపించారు.

అవగాహనతోనే సైబర్ నేరాలకు చెక్

మొదటి పేజీ తరువాయి

ప్రజల్లో అవగాహన, వారి భాగస్వామ్యం, అప్రమత్తతతోనే సైబర్ నేరాలను నియంత్రించవచ్చన్న ఆలోచనతో నెల రోజులు సాగిన 'సైబర్ సెక్యూరిటీ ఫ్లాష్ వాక్' కార్యక్రమాలు విజయవంతమయ్యాయని రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ బ్యూరో డీజీ శిఖా గోయల్ తెలిపారు. గత నెల ఒకటో తేదీ నుంచి 31 వరకూ రాష్ట్రవ్యాప్తంగా 4,248 సైబర్ సెక్యూరిటీ ఫ్లాష్ వాక్‌లు నిర్వహించి.. 2,78,428 మందికి సైబర్ భద్రతపై అవగాహన కల్పించామన్నారు. ఈ ఏడాది జనవరి నుంచి సెప్టెంబరు వరకూ 24,886 కార్యక్రమాలతో 15,48,905 మందికి అవగాహన కల్పించడంతో దాదాపు 20.2 శాతం సైబర్ నేరాలు తగ్గాయ్యాయన్నారు. గతేడాది తెలంగాణలో సైబర్ నేరాల ఆర్థిక నష్టం రూ.1,104.42 కోట్లు కాగా, ఈ ఏడాది రూ.881.72 కోట్లేనన్నారు.సురక్షా కా తిరంగా, ఆగు, ఆలోచించు, విచారించు వంటి అవగాహన కార్యక్రమాలు, ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్ వంటి క్యాచీ స్లోగన్లతో ప్రజల వద్దకు తమ సైబర్ వారియర్లు చేరుకున్నారని శిఖా గోయల్ తెలిపారు. దీని వల్ల ప్రజల్లో అవగాహన పెరిగి సైబర్ నేరానికి గురైతే వెంటనే ఫిర్యాదు చేస్తున్నారని, దీంతో వేగంగా స్పందించి సైబర్ నేరగాళ్ల బ్యాంకు ఖాతాల్లోని డబ్బును స్తంభింప చేయగలుగుతున్నట్లు తెలిపారు. గతేడాది సైబర్ నేరగాళ్ల ఖాతాల్లో ఉన్న రూ.183.11 కోట్ల నగదును జప్తు చేయగా, ఈ ఏడాది ప్రజల అవగాహన, సత్వర ఫిర్యాదులతో రూ.260.30 కోట్లు జప్తు చేసి.. బాధితులకు న్యాయం అందివ్వగలిగామన్నారు. రూ.77.19 కోట్ల పెరుగుదల నమోదైందని, ముఖ్యంగా పెట్టుబడి ఆఫర్ల వల్లే అత్యధిక నష్టం వాటిల్లుతుందని, విద్యాధికులే ఎక్కువగా నష్ట పోతున్నారని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు.

ఏపీకి మరో తుపాను ముప్పు..

మొదటి పేజీ తరువాయి

తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై కీలక ఆదేశాలు జారీ చేశారు.వాతావరణ శాఖ అంచనాల ప్రకారం, నైరుతి బంగాళాఖాతంలో ఉన్న వాయుగుండం వేగంగా బలపడి తీవ్ర వాయుగుండంగా, అనంతరం తుపానుగా మారనుంది. రేపటికి (నవంబరు 2) ఇది పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో తీవ్ర తుపానుగా రూపాంతరం చెందుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ తుపాను నవంబరు 3న ఉదయం బాపట్ల సమీపంలో తీరం దాటే అవకాశం ఉందని, ఆ సమయంలో గంటకు 100 నుంచి 110 కిలోమీటర్ల వేగంతో ప్రచండ గాలులు వీస్తాయని హెచ్చరించారు.ఈ తుపాను ప్రభావంతో నవంబరు 2 నుంచి దక్షిణ, మధ్య కోస్తా జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు, అక్కడక్కడ అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. నవంబరు 3, 4 తేదీల్లో పలు ప్రాంతాల్లో భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు పడతాయని అంచనా వేశారు. ముఖ్యంగా 20 మండలాల్లో అత్యంత భారీ వర్షాలు కురవచ్చని అధికారులు గుర్తించారు. వీటిలో ఏలూరు జిల్లాలో 9, కృష్ణాలో 5, ఎన్టీఆర్ జిల్లాలో 5, బాపట్లలో ఒక మండలం ఉన్నాయి. నవంబరు 3న ఏలూరు జిల్లాలో సగటున 179 మిల్లీమీటర్లు, కృష్ణాలో 163, ఎన్టీఆర్‌లో 161, పశ్చిమ గోదావరిలో 147, గుంటూరులో 119, బాపట్లలో 104 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని వివరించారు.భారీ వర్షాల కారణంగా బుడమేరు వద్ద నవంబరు 3న సుమారు 32,500 క్యూసెక్కుల వరద ప్రవాహం రావచ్చని, అలాగే ఎర్రకాల్వ, గోనెలవాగు, జల్లేరు, పంపా వంటి జలాశయాలకు భారీ వరద ముప్పు పొంచి ఉందని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. బలమైన గాలుల వల్ల 12 జిల్లాల్లో సుమారు 12,102 నుంచి 15,128 విద్యుత్ స్తంభాలు దెబ్బతినవచ్చని ప్రాథమికంగా అంచనా వేశారు.ఇదే సమావేశంలో, ఇటీవల రాష్ట్రాన్ని అతలాకుతలం చేసిన 'అర్నబ్' తుపాను నష్టం, సహాయక చర్యలపై కూడా అధికారులు సీఎంకు నివేదిక సమర్పించారు. ప్రభావిత ప్రాంతాల్లో విద్యుత్ పునరుద్ధరణ పనుల పురోగతిని చంద్రబాబు అడిగి తెలుసుకున్నారు. అన్ని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను పూర్తిగా పునరుద్ధరిస్తామని అధికారులు ముఖ్యమంత్రికి హామీ ఇచ్చారు. రాబోయే తుపాను వల్ల ప్రాణ, ఆస్తి నష్టాన్ని వీలైనంత మేర తగ్గించేందుకు అధికార యంత్రాంగం సర్వసన్నద్ధంగా ఉండాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

తలచుకుంటే 10 నిమిషాల్లో అణు కేంద్రాల ధ్వంసం

మొదటి పేజీ తరువాయి

వాషింగ్టన్, నవంబరు 1: తాము తలచుకుంటే పది నిమిషాల్లో ఇరాన్ అణు కేంద్రాలను ధ్వంసం చేస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చెప్పారు. ఇప్పటికే ఇరాన్ అణుశక్తిని చాలా వరకు దెబ్బతీశామని, ఇంకా తమ లక్ష్యాల్లో ఇరాన్‌లోని పికాక్సీ పర్వత ప్రాంతం కూడా ఉందని తెలిపారు. ఒకవేళ అమెరికా దాడికి దిగితే వెంటనే తీవ్రంగా ప్రతిస్పందించాలని.. ఎలాంటి భౌగోళిక పరిమితులు పెట్టుకోకుండా శత్రు స్థావరాలను నాశనం చేయాలని సైన్యానికి ఇరాన్ సుప్రీంలీడర్ మొజ్తాబా ఖమేనీ ఆదేశించిన నేపథ్యంలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. ఫ్లారిడాలోని తన నివాసంలో ఆయన మీడియాతో మాట్లాడారు. 'ఇరాన్‌లో ఇంకా ఒకట్రెండు అణుకేంద్రాలు మిగిలి ఉన్నాయి. తలచుకుంటే వాటిని పది నిమిషాల్లో ధ్వంసం చేయగలం' అని చెప్పారు. ఇరాన్‌పై దాడి చేయబోతున్నారా అని ప్రశ్నించగా.. అది తెలివి తక్కువ ప్రశ్న అని, తాను దాడి చేయాలనుకుంటే, చెప్పి చేస్తానా అని అన్నారు. ఇరాన్ నాయకత్వంతో చర్చలు జరుగుతున్నాయని, కానీ వాళ్లను నమ్మలేమన్నారు. కాగా, ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుకు ట్రంప్ ఫోన్ చేసి మాట్లాడారు. ఇరాన్‌పై స్వల్ప సమయంలోనే భారీస్థాయి లో విరుచుకుపడి.. కీలక లక్ష్యాలను దెబ్బతీసే దిశ గా ఇరువురు చర్చలు జరిపినట్టుగా సమాచారం.

ఈసారి మాపై దాడి చేస్తే, ప్రపంచంలో ఎక్కడైనా
ప్రతిదాడి చేస్తాం

మొదటి పేజీ తరువాయి

చేశారు. "శత్రువులు మళ్లీ సైనిక లేదా ఉగ్రవాద దాడులకు దిగితే, ఆ ఘర్షణలు ఎప్పుడు, ఎలాంటి పరిస్థితుల్లో ముగుస్తాయో ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ ఇరాన్ సైన్యం, ఇరాన్ ప్రజలే నిర్ణయిస్తారు" అని మొజ్తబా స్పష్టం చేసినట్లు ఆయన కార్యాలయం వెల్లడించింది. "శత్రు దేశాల భౌతిక, అభౌతిక ఆస్తులన్నింటినీ లక్ష్యం చేసుకునేలా టార్గెట్ డేటాబేస్‌ను నవీకరించాలని సూచించారు.ఈ సమావేశంలో సైనిక కమాండర్లు కూడా తమ సంసిద్ధతను ఖమేనీకి వివరించారు. పర్షియన్ గల్ఫ్ తీరం, హర్మూజ్ జలసంధి, ఒమన్ గల్ఫ్ సహా దేశ సరిహద్దుల వద్ద గరిష్ఠ స్థాయిలో అప్రమత్తంగా ఉన్నామని తెలిపారు. ఆయుధాలు, నిఘా పరికరాలు, మందుగుండు సామగ్రి ఉత్పత్తిని గణనీయంగా పెంచినట్లు నివేదించారు. సైనిక నిఘాను బలోపేతం చేయడం, స్వదేశీ రక్షణ సామర్థ్యాలను విస్తరించడంపై దృష్టి సారించినట్లు పేర్కొన్నారు.మరోవైపు, ఇరాన్ ఉన్నత భద్రతా అధికారి మొహసెన్ రెజాయ్ మాట్లాడుతూ.. తమపై దాడి జరిగితే విధ్వంసకరంగా దెబ్బతీస్తామని, కొత్త ఆయుధాలను ఉపయోగిస్తామని హెచ్చరించారు. అయితే, అమెరికా తమ ఏడు షరతులకు అంగీకరిస్తే దౌత్యానికి ఇంకా అవకాశం ఉందని తెలిపారు. అంక్షల ఎత్తివేత, అమెరికా సైనిక ఉనికిని తగ్గించడం, స్తంభింపజేసిన ఆస్తుల విడుదల, చమురు మినహాయింపుల పునరుద్ధరణ వంటివి ఈ షరతులలో ఉన్నాయి.ఈ హెచ్చరికల నేపథ్యంలోనే తెరవెనుక దౌత్యపరమైన చర్చలు కూడా కొనసాగుతున్నాయి. అయితే చర్చలు బాగానే సాగుతున్నప్పటికీ, ఇరాన్ "అంత నమ్మదగినది కాదు" అని, అవసరమైతే వారి అణు కేంద్రాలపై దాడి చేసే అవకాశం ఉందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యానించడం ఉద్రిక్తతలను మరింత పెంచుతోంది.

'జ్ఞానేశ్ కుమార్ తర్వాత
మీ వంతే మోదీజీ'..

మొదటి పేజీ తరువాయి

చేశారు. ఆయనను పదవి నుంచి తొలగించి జైలుకు పంపిస్తామని హెచ్చరించారు. ఆ తర్వాత తమ పోరాటం ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాపై ఉంటుందని పేర్కొన్నారు. ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో ఇండియా కూటమి నిర్వహించిన భారీ ర్యాలీలో రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు."జ్ఞానేశ్ కుమార్ తర్వాత మీ వంతే మోదీజీ" అంటూ ప్రధానిని ఉద్దేశించి హెచ్చరించారు. జ్ఞానేశ్ కుమార్ లేకపోతే మోదీ ప్రధాని, అమిత్ షా హోంమంత్రి అయ్యేవారు కాదని వ్యాఖ్యానించారు. దేశంలో ఎన్నికల ప్రక్రియను ప్రభావితం చేసేందుకు ఓటర్ల జాబితాలో పేర్ల తొలగింపు, చేర్పులు చేస్తున్నారని ఆరోపించారు. ఈవీఎంల ద్వారా కూడా ఓట్ల చోరీకి పాల్పడుతున్నారని విమర్శించారు. మధ్యప్రదేశ్, హర్యానా, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, కర్ణాటకతో పాటు 2024 లోక్‌సభ ఎన్నికల్లోనూ అక్రమాలు జరిగాయని ఆరోపించారు.2024 ఎన్నికల తర్వాత దేశంలోని 15 శాతం మంది ఓటర్ల పేర్లను జాబితా నుంచి తొలగించారని రాహుల్ పేర్కొన్నారు. ఆ ఎన్నికలు చట్టవిరుద్ధంగా జరిగాయని, ప్రజల తీర్పును దొంగిలించారని ఆరోపించారు. ఓటర్ల పేర్ల తొలగింపు దేశద్రోహంతో సమానమని, ఇది అత్యంత తీవ్రమైన కేసుల్లో ఒకటని అభివర్ణించారు. ఈ ఆరోపణలకు ఎన్నికల సంఘం వెల్లడించిన గణాంకాలే ఆధారమని చెప్పారు.దేశ సంపద కొంత మంది చేతుల్లోనే కేంద్రీకృతమవుతోందని రాహుల్ విమర్శించారు. రైతులు కష్టపడి పండించిన పంటకు తగిన ప్రతిఫలం దక్కాలని, చదువుకున్న విద్యార్థులకు ఉద్యోగాలు రావాలని అన్నారు. యువత, మహిళలు, కార్మికులు, రైతులకు హక్కులు దక్కడం లేదని ఆరోపించారు. దేశం ఇద్దరు ముగ్గురు సంపన్నుల సొత్తు కాదని, ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు ఉండాలని స్పష్టం చేశారు.అందరూ స్వేచ్ఛగా జీవిస్తూ, తమ కష్టానికి తగిన ఫలితం పొందే భారతదేశం కావాలని ఆకాంక్షించారు. తనకు మతం కంటే ప్రతి భారతీయుడి గొంతుకే ముఖ్యమని చెప్పారు. మోదీ, అమిత్ షా, జ్ఞానేశ్ కుమార్‌లపై తనకు వ్యక్తిగత ద్వేషం లేదని, బీజేపీ, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలపై దాడులు చేయబోమని అన్నారు. ప్రేమ, అహింస మార్గంలోనే పోరాడతామని, అయితే రాజ్యాంగాన్ని ధ్వంసం చేయడానికి మాత్రం అనుమతించబోమని హెచ్చరించారు.ఈ ఆందోళన ఏ ఒక్క పార్టీ కోసం కాదని, ప్రజాస్వామ్యం, రాజ్యాంగ పరిరక్షణ కోసమని ఇండియా కూటమి నేతలు చెబుతున్నారు. మరోవైపు, ఎన్నికల సంఘం మాత్రం ఓటర్ల జాబితా సవరణలో అనర్హులు, మరణించినవారు, వేరే ప్రాంతాలకు వెళ్లిపోయినవారు, నకిలీ పేర్లను గుర్తించి తొలగిస్తున్నామని వివరిస్తోంది. సవరణలో గుర్తించిన 13.39 కోట్ల పేర్లన్నీ అర్హులైన ఓటర్ల తొలగింపుగా భావించరాదని స్పష్టం చేసింది. పేర్లు తొలగించిన, అర్హులైన ఓటర్లు నిబంధనల ప్రకారం మళ్లీ నమోదు చేసుకోవచ్చని తెలిపింది.

రాహుల్.. మీరెప్పటికీ ప్రధాని కాలేరు!

మొదటి పేజీ తరువాయి

ఓడుతూ వచ్చిందన్నారు. తన కుమారుడిని ప్రధానిగా చూడాలన్న సోనియాగాంధీ కల కలగానే మిగిలిపోయిందని చెప్పారు. 'దీంతో ఆమె 'మాక్ పార్లమెంటు' అనే కొత్త ఆలోచనతో వచ్చారు. రాహుల్‌కు ఓ విషయం చెప్పదలిచాను. మీరు ప్రధాని అవ్వాలనుకుంటే మాక్ పార్లమెంటులోనే జీవితాంతం ఉండండి. ఎందుకంటే మీరెప్పటికీ ప్రధాని కాలేరు. 1984లో సరిగ్గా ఇదే రోజున కాంగ్రెస్ ప్రోద్బలంతో వేల మంది సిక్కులను క్రూరంగా హత్య చేశారు. వేల మందిని సజీవ దహనం చేశారు. చాలా మంది సిక్కులు భయపడి పారిపోయారు. భారీ వృక్షం కూలినప్పుడు భూమి కంపిస్తుందని నాటి ప్రధాని రాజీవ్‌గాంధీ చేసిన వ్యాఖ్యను ఎప్పటికీ మరువలేను.ఇప్పుడాయన కుమారుడు సిక్కుల గాయాలను రేపేలా ఇవాళ ర్యాలీ నిర్వహించారు. నాడు దమనకాండకు పాల్పడినవారిపై కేసులను మోదీ ప్రభుత్వం వచ్చాక తిరిగి తెరిచింది. బాధితులకు తలో రూ.5 లక్షల సాయం చేసింది. దమనకాండను ప్రేరేపించిన కాంగ్రెస్ నేతలను జైలుకు పంపేలా చేసింది' అని దుయ్యబట్టారు. అసత్య ప్రచారంతో, అరాచకాలు సృష్టిస్తూ.. పార్లమెంటు కార్యకలాపాలను అడ్డుకున్నాయని విమర్శించారు. దమ్ముంటే ఓట్ల చోరీపై ప్రత్యేక పార్లమెంటు సమావేశాల్లో చర్చించాలని సవాల్ విసిరారు.

మోదీ ప్రభుత్వాన్ని పడగొట్టాలనే: నడ్డా

మోదీ ప్రభుత్వాన్ని కూల్చాలన్న దురుద్దేశంతోనే.. సిక్కుల అణచివేత జరిగిన రోజున కాంగ్రెస్ ఢిల్లీలో ర్యాలీ చేపట్టిందని కేంద్ర ఆరోగ్య మంత్రి జేపీ నడ్డా ఆరోపించారు. ఇదో పిచ్చి నాటకమని.. కాంగ్రెస్ రాజకీయ భవిష్యత్‌కు ఇక తెరపడినట్లేనని ఢిల్లీలో విలేకరుల సమావేశంలో స్పష్టంచేశారు. విపక్షాల నిరసన ర్యాలీ.. ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికైన మోదీ ప్రభుత్వాన్ని తొలగించి.. భారత ప్రజాస్వామ్యాన్ని అరాచకం, గందరగోళంలోకి నెట్టేందుకు పకడ్బందీగా పన్నిన కుట్రేనని స్పష్టంచేశారు. పండుగల సీజన్‌లో లక్షలాది మంది దుకాణదారులు, వ్యాపారుల ఆదాయాన్ని దెబ్బతీయడం.. దేశాన్ని అప్రతిష్ఠ పాల్జేయడమే దీని లక్ష్యాలని చెప్పారు. నవంబరు 1 భారత ప్రజాస్వామ్య చరిత్రలోనే మాయనిమచ్చగా నిలిచిందన్నారు. సిక్కుల పట్ల చేసిన మహాపాపానికి గాంధీ కుటుంబం ఇప్పటికీ క్షమాపణ చెప్పలేదని.. వేల మంది సోదరీమణులు పసుపు కుంకుమలు పోగొట్టుకున్నారని.. ఢిల్లీలో ఉన్న 'విడో కాలనీ' కాంగ్రెస్ రక్తచరిత్రకు తార్కాణంగా నిలుస్తోందని తెలిపారు. ఇదివరకు జరిగిన నిరసనల కారణంగా చిన్న వ్యాపారులు, వీధి వ్యాపారులు రూ.3 వేల కోట్లు నష్టపోయారని.. తాజా ఆందోళనలతో ధనత్రయోదశి, దీపావళి, ఛఠ్‌పూజ పండుగల వేళ మరో పది వేల కోట్లు నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని చెప్పారు. అయినా రాహుల్‌గాంధీకి ఇవేమీ పట్టవని, వ్యాపార, వాణిజ్య సంఘాల వినతిపత్రాలను, లేఖలను ఆయన లక్ష్యపెట్టలేదని ఆక్షేపించారు. విదేశాలకు వెళ్లి భారత్‌ను అవమానిస్తారని.. తిరిగొచ్చాక దేశ ప్రజాస్వామ్యం, ఎకానమీపై దాడి చేస్తారని దుయ్యబట్టారు.

పశ్చిమ ఢిల్లీలో బీజేపీ భారీ ప్రదర్శన..

సిక్కులపై దమనకాండను వ్యతిరేకిస్తూ.. బీజేపీ ఆదివారం పశ్చిమ ఢిల్లీలోని హరినగర్ నుంచి తిలక్‌నగర్ వరకు భారీ పాదయాత్ర నిర్వహించింది. కేంద్ర పెట్రోలియం మంత్రి హర్‌దీప్ సింగ్ పురీ దీనికి నాయకత్వం వహించారు. ఢిల్లీ సీఎం రేఖా గుప్తా, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు హర్ష్ మల్హోత్రా, ఢిల్లీ మంత్రి మంజీందర్‌సింగ్ సిర్సా, సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది హెచ్ఎస్ ఫూల్కా ఇందులో పాల్గొన్నారు. కాంగ్రెస్, రాహుల్‌గాంధీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. హరియాణాలోని రోహతక్‌లో జరిపిన ర్యాలీకి బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ హాజరయ్యారు.

హిమాచల్‌ప్రదేశ్ రాజధాని సిమ్లాలో జరిగిన పాదయాత్రలో అస్సాం సీఎం హిమంత బిశ్వ శర్మ, కేంద్ర మాజీ మంత్రి అనురాగ్ ఠాకూర్ పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే బియ్యం విక్రయించాలి

నిబంధనలు ఉల్లంఘిస్తే వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకుంటాం

అదనపు కలెక్టర్ బి.చెన్నయ్య




నాగర్ కర్నూల్,మన ప్రజాపక్షం:
నాగర్ కర్నూల్ జిల్లాలో బియ్యం కొనుగోలు చేసే వినియోగదారులపై అదనపు భారం పడకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన గరిష్ఠ ధరలకే బియ్యాన్ని విక్రయించాలని జిల్లా అదనపు కలెక్టర్ బి.చెన్నయ్య జిల్లాలోని వ్యాపారులను ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి నిర్ణీత ధరల కంటే అధికంగా బియ్యం విక్రయిస్తే సంబంధిత వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ మేరకు ఆదివారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో అదనపు కలెక్టర్ బి.చెన్నయ్య వివరాలు వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్, రాష్ట్ర రైస్ మిల్లర్ల సంఘాల ప్రతినిధుల మధ్య నిర్వహించిన సమావేశంలో వివిధ రకాల బియ్యం విక్రయాలకు సంబంధించి గరిష్ఠ ధరలను ఖరారు చేసినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన ధరల ప్రకారం తెలంగాణ బీపీటీ బియ్యం కిలో రూ.66, సోనా బియ్యం కిలో రూ.74, శ్రీరామ్ గోల్డ్ బియ్యం కిలో రూ.79కు మించి విక్రయించరాదని అయన స్పష్టం చేశారు.రైస్ మిల్లర్లు, ట్రేడర్లు, హోల్‌సేల్ డిపో నిర్వాహకులు, చిల్లర వ్యాపారులు రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ధరలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. నిర్ణీత ధరల కంటే అధికంగా వసూలు చేస్తున్నట్లు తనిఖీల్లో గుర్తిస్తే సంబంధిత వ్యాపారులపై నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ హెచ్చరించారు.నాగర్ కర్నూల్ జిల్లాలోని ప్రజలకు నాణ్యమైన బియ్యం న్యాయమైన ధరలకు అందుబాటులో ఉండేలా వ్యాపారులందరూ జిల్లా యంత్రాంగానికి, ప్రభుత్వానికి సహకరించాలని అదనపు కలెక్టర్ బి.చెన్నయ్య కోరారు.



జాతీయ ప్రతిభా ఉపకార వేతన పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన డిఈఓ ఏ.రమేష్ కుమార్

నాగర్ కర్నూల్,మన ప్రజాపక్షం:
నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల,జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో ఆదివారం నిర్వహించిన జాతీయ ప్రతిభా ఉపకార వేతన పరీక్ష (ఎన్ఎంఎంఎస్)కేంద్రాలను జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.రమేష్ కుమార్ సందర్శించి పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించారు.ఈ సందర్భంగా పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలు, పరీక్షల నిర్వహణకు చేపట్టిన ఏర్పాట్లు, పరీక్షా విధానాన్ని డిఇఓ రమేష్ కుమార్ పరీక్షా కేంద్రాల్లో పరిశీలించారు. పరీక్షలు నిబంధనలకు అనుగుణంగా, పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా పరీక్షా కేంద్రాల సిబ్బందికి పలు సూచనలు చేశారు.నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని మూడు పరీక్షా కేంద్రాల్లో మొత్తం 817 మంది విద్యార్థులకు గాను, 770 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. 47 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. మొత్తం 94.25 శాతం మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు జిల్లా విద్యాశాఖ అధికారులు వెల్లడించారు.ఆయన వెంట పరీక్షల నిర్వహణ అధికారి రాజశేఖర్ రావు, జిల్లా టెస్ట్ బుక్ మేనేజర్ నరసింహులు,బిజినపల్లి ఎంఈఓ సయ్యద్ మైనుద్దీన్, ప్రధానోపాధ్యాయులు భాస్కర్ రెడ్డి తదితరులు ఉన్నారు.



నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో విరజిల్లాలి!

నాగర్ కర్నూల్,మన ప్రజాపక్షం:
ఆదివారం నాడు రెండవ జన్మదిన వేడుకలను జరుపుకుంటున్న చిరంజీవి ద్రితిని అక్షింతలు వేసి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఆనందంగా ఉండాలని దీవించామని అచ్చంపేట డివిజన్ విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు టి.సురేందరరెడ్డి మరియు సంఘం అసోసియేట్ అధ్యక్షులు మంతటి నారాయణలు తెలిపారు.విశ్రాంత ఉపాధ్యాయులు పానుగంటి కృష్ణయ్య దంపతుల మొదటి కుమారుని కూతురు ద్రితిని రెండవ సంవత్సర జన్మదిన వేడుకలు కందూరి ఎల్లయ్య ఫంక్షన్ హాల్లో బంధుమిత్రుల ఆనందోత్సవాల మధ్యన ఘనంగా జరిగాయన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బుజ్జితల్లి ద్రితి జన్మదిన వేడుకలు జరుపుకుంటున్న వేళ బంగారు తల్లి నువ్వు ఎప్పుడు ఇలాగే నవ్వుతూ హ్యాపీగా ఉండాలన్నారు. రెండు సంవత్సరాలు నీ ముద్దు ముద్దు మాటలతో కృష్ణయ్య ఇంట్లో ఎంతో సంతోషాన్ని నింపాయన్నారు. పాప నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఎంతో ఉన్నతంగా ఎదగాలి అని కోరుకుంటున్నామన్నారు. పాప భవిష్యత్తులో ఉన్నతమైన చదువులు చదివి కృష్ణయ్య సాగర్ ఇంటి పేరు నిలబెట్టాలని కోరుతున్నామన్నారు. ఈ రెండు సంవత్సరాలు పాపతో మీకు ఎన్నో మధురమైన జ్ఞాపకాలను ఇచ్చాయన్నారు. ఎల్లప్పుడూ సంతోషంగా ఆరోగ్యంగా ఉండాలని ఆ భగవంతుని కోరుతున్నామన్నారు.పుట్టినరోజు పాప వేడుకలను బంధుమిత్రుల మధ్య ఇంత అందంగా, ఘనంగా జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ రెండు సంవత్సరాలు తన చిరునవ్వులతో, ముద్దు ముద్దు మాటలతో మీ అందరిని అలరిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో కృష్ణయ్య బంధుమిత్రులు పాల్గొన్నారు.



ఎండిన పంటలు...నేలకొరిగిన వరి...అన్నదాతకు అపార నష్టం

పంట నష్టాలను పరిశీలించిన రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు దొడ్డా వెంకటయ్య

చిలుకూరు,మన ప్రజాపక్షం:
మండల కేంద్రంలో ఎండిపోయిన కంది, పెసర పంటలతో పాటు గాలి, వానకు నేలకొరిగిన వరి పంటలను తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు దొడ్డా వెంకటయ్య రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా పంటల నష్టాన్ని రైతులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం దొడ్డా వెంకటయ్య మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాలు, వర్షాభావ పరిస్థితుల కారణంగా పంటలు దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. ఎండిపోయిన పంటలకు, దెబ్బతిన్న వరి పంటలకు ప్రభుత్వం నష్టపరిహారం అందించి రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో చిలుకూరు వ్యవసాయ శాఖ అధికారి సల్మాబేగం, రైతు అలసగాని అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

మురాసు తుపాను నేపథ్యంలో

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

భారీ వర్షాలు, ఈదురుగాలులు, పిడుగుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి

జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్



నాగర్ కర్నూల్,మన ప్రజాపక్షం:
భారత వాతావరణ శాఖ(ఐఎండి)జారీ చేసిన హెచ్చరికల ప్రకారం మురాసు తుపాను ప్రభావంతో నాగర్‌కర్నూల్ జిల్లాలో నవంబర్ 2వ తేదీ ఉదయం 8:30 గంటల నుంచి నవంబర్ 3వ తేదీ ఉదయం 8:30 గంటల వరకు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ఆరెంజ్ అలర్ట్ జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ తెలిపారు. నవంబర్ 3, 4 తేదీల్లో ఎల్లో అలర్ట్ ఉన్నట్లు పేర్కొన్నారు.మురాసు తుపాను నవంబర్ 2వ తేదీ రాత్రి 11:30 గంటల నుంచి నవంబర్ 3వ తేదీ తెల్లవారుజామున 4 గంటల మధ్య ఆంధ్రప్రదేశ్ తీరాన్ని దాటే అవకాశం ఉందని వాతావరణ శాఖ సూచించినట్లు తెలిపారు. నవంబర్ 2వ తేదీ మధ్యాహ్నం నుంచి ఈదురుగాలుల తీవ్రత పెరిగి, రాత్రి నుంచి నవంబర్ 3వ తేదీ మధ్యాహ్నం వరకు గంటకు 60 నుంచి 90 కిలోమీటర్ల వేగంతో బలమైన గాలులు వీచే అవకాశం ఉందని, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లవద్దని, చెట్లు, విద్యుత్ స్తంభాలు, హోర్డింగ్‌ల కింద ఆశ్రయం పొందవద్దని, పిడుగులు పడే సమయంలో బహిరంగ ప్రదేశాల్లో ఉండరాదని సూచించారు. రైతులు వ్యవసాయ పనుల విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, పశువులను సురక్షిత ప్రాంతాల్లో ఉంచాలని తెలిపారు.లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వర్షపు నీరు నిలిచే ప్రాంతాలు, వాగులు, వంకలు దాటే ప్రయత్నం చేయరాదని సూచించారు. సంబంధిత శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండి ప్రజలకు అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉండాలని కలెక్టర్ సూచించారు.అత్యవసర సేవల కోసం కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన హెల్ప్ లైన్ 08540- 230201 నెంబర్కు సంప్రదించాలని కోరారు.జిల్లా ప్రజలు వాతావరణ శాఖ సూచనలను పాటిస్తూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ కోరారు.

విద్యార్థి,యువకుల పోరాటాలు పాలకులను ప్రశ్నించే ప్రజా ఉద్యమాలు కావాలి

నాగర్ కర్నూల్,మన ప్రజాపక్షం:
నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ఆదివారం నాడు సిపిఐ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అఖిల భారత విద్యార్థి సమాఖ్య,అఖిలభారత యువజన సమాఖ్య ఉమ్మడి జిల్లా అధ్యక్ష,కార్యదర్శుల సమావేశంలో బాల నరసింహా మాట్లాడుతూ ఈ దేశంలో పేదలకు విద్య అందని ద్రాక్ష గానే మిగిలిందని ప్రభుత్వ విద్యా సంస్థలను నిర్వీర్యం చేస్తూ కార్పొరేట్ కు పత్తాను పలుకుతున్నారని విమర్శించారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో 10 శాతం, రాష్ట్ర బడ్జెట్లో 30% నిధులు కేటాయించినప్పుడే మరియు ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ,అధ్యాపక, ఇతర శాఖలలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసినప్పుడు పేద విద్యార్థులకు న్యాయం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో సంక్షేమ హాస్టళ్లకు,గురుకుల పాఠశాల మరియు కళాశాలలకు సొంత భవనాలు నిర్మించాలని కోరారు.కేంద్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థను నిర్వీర్యపరుస్తూ,ప్రశ్నపత్రాల లీకేజీలకు పాల్పడుతూ కుట్ర పదుతుందని దీనిని విద్యార్థులు సమైక్య పోరాటాలతోనే నివారించాలని గుర్తు చేశారు. అదేవిధంగా రాష్ట్రంలో స్కాలర్షిప్ల,ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిలను సకాలంలో పేద విద్యార్థులకు అందే విధంగా విద్యార్థి, యువజన సంఘాలు కృషి చేయాలని అన్నారు. అదేవిధంగా స్త్రీ విద్య హక్కుల కోసం ప్రభుత్వం పై పోరాటం చేయాలని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యువత ఉపాధి కోసం ఆయా జిల్లాలలో పరిశ్రమలు ఏర్పాటు చేయాలని అన్నారు. పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశ్నించే పోరాట శక్తులుగా విద్యార్థి,యువజన సంఘాలు కృషి చేయాలని అన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విశ్వవిద్యాలయాలను రాజకీయ పరంగా కాకుండా విద్యార్థులను పరిశోధనల వైపు మళ్ళించాలని అన్నారు.దేశంలో నిరుద్యోగ సమస్యలను పరిష్కరిస్తూ విద్యారంగాన్ని ప్రైవేటీకరణ దిశగా నడిపించే విధానాలను వ్యతిరేకిస్తూ ప్రభుత్వ విద్యారంగా పరిరక్షణ కోసం ఉద్యమాలను మరింత బలవపీఠం చేయాలని విద్యార్థి యువజన సంఘాలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కొండపల్లి రాము, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రేమ్ కుమార్, రమేష్,మధు గౌడ్, లక్ష్మణ్ బసవరాజ్, రాజశేఖర్, ప్రవీణ్, భరత్, శివ,నరేష్, శ్రీకాంత్, కృష్ణ,ఉదయ్ కుమార్, పరమేష్,సంతోష్,జగన్,విజయ్ తదితరులు పాల్గొన్నారు.





ప్రజా యుద్ధ నౌక గద్దర్ విగ్రహావిష్కరణ కరపత్రం విడుదల

నవంబర్ 22న అచ్చంపేటలో గద్దర్ అన్న విగ్రహావిష్కరణ సభ

లింగాల,మన ప్రజాపక్షం:
ప్రజా యుద్ధ నౌక గద్దర్ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని 2026 నవంబర్ 22న అచ్చంపేట పట్టణంలో నిర్వహించనున్న నేపథ్యంలో, కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను బాలుమూరు, లింగాల మండల కేంద్రాల్లో విడుదల చేశారు. అంబేద్కర్ విగ్రహం వద్ద, లింగాల చౌరస్తాలో కరపత్రాలను ఆవిష్కరించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి మహబూబ్నగర్ పెండింగ్ ప్రాజెక్టు జలసాధన జేఏసీ బేక్కం జనార్ధన్, లింగస్వామి, శ్రీనివాసులు, లింగాల మండలం సర్పంచి బుడ్డయ్య, బాలాజీ,శ్రీశైలం పర్వతాలు, స్వామి, కృష్ణయ్య నిరంజన్, అంబడపల్లి భీమయ్య,ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి జక్క బాలకృష్ణయ్య, గద్దర్ విగ్రహ కమిటీ కన్వీనర్ జక్క గోపాల్, బాలకిష్టయ్య, ప్రజా కళాకారుడు మన్నెముని లింగస్వామి, మూడ్ మోహన్ (గంటల), చెవ్వ పాండు, శ్రీకాంత్ యువ నాయకులు అనిల్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.గద్దర్ అన్న విగ్రహావిష్కరణ సభకు ప్రజా కళాకారులు, ప్రజాసంఘాల నాయకులు, యువజన సంఘాల ప్రతినిధులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.



రైల్వే ట్రాక్‌పై దొరికిన బ్యాగును బాధ్యతాయుతంగా అప్పగించిన కీమెన్ దయానంద్

జనగామ, మన ప్రజాపక్షం:
జనగామ రైల్వే స్టేషన్ పరిధిలో రైల్వే ట్రాక్‌పై ఒక బ్యాగు కనిపించడంతో, విధుల్లో ఉన్న కీమెన్ దయానంద్ వెంటనే అప్రమత్తమై సంబంధిత అధికారులను సంప్రదించారు. అనంతరం ఆ బ్యాగును జనగామ స్టేషన్ మాస్టర్ కి, జీఆర్పీ కానిస్టేబుల్ వెంకన్నకి అప్పగించడం జరిగింది.బ్యాగులో విలువైన వస్తువులు ఉన్నట్లు గుర్తించిన కానిస్టేబుల్ నరేష్ నిజాయితీతో మరియు బాధ్యతాయుతంగా వ్యవహరించి బ్యాగును అప్పగించిన కీమెన్ దయానంద్‌ను ప్రత్యేకంగా అభినందించారు.

కేజీబీవీల్లో డీఈఓ రమేష్ కుమార్ ఆకస్మిక తనిఖీలు


పదో తరగతి విద్యార్థినులకు గణిత పాఠాలు బోధించిన డీఈఓ

విద్యా ప్రమాణాల పెంపునకు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదేశం

విద్యార్థినుల హాజరు,వసతులు, భోజన నాణ్యతపై ఆరా

రాకొండ కేజీబీవీలో బూట్ల పంపిణీ





నాగర్ కర్నూల్, మన ప్రజాపక్షం:
కస్తూరిబా పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మెరుగుపరచడంతో పాటు విద్యార్థినులకు నాణ్యమైన విద్య, మెరుగైన వసతులు అందించడమే లక్ష్యంగా జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ) రమేష్ కుమార్ ఆదివారం కేజీబీవీ పాఠశాలలను ఆకస్మికంగా సందర్శించి క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించారు. నాగర్ కర్నూల్ నియోజకవర్గ పరిధిలోని తాడూరు, తెలకపల్లి మండలాల్లో ఉన్న కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలను సందర్శించి పాఠశాలల నిర్వహణ, విద్యార్థినులకు కల్పిస్తున్న సౌకర్యాలు, భోజన ఏర్పాట్లు, బోధనా తీరును పరిశీలించారు.ముందుగా తాడూరు మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించిన డీఈఓ రమేష్ కుమార్ పాఠశాలలో విద్యార్థినుల హాజరు శాతాన్ని పరిశీలించారు. విద్యార్థినులకు అందుబాటులో ఉన్న వసతి సౌకర్యాలు, తరగతి గదుల నిర్వహణ, భోజన ఏర్పాట్లపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా ఆదివారం మెనూ ప్రకారం విద్యార్థినులకు అందిస్తున్న ఆహార పదార్థాలు, భోజన నాణ్యత, పరిశుభ్రత తదితర అంశాలపై ఆరా తీశారు. విద్యార్థినులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యమైన, పౌష్టికాహారం అందుతున్నదీ లేనిదీ పరిశీలించారు.ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థినులతో ప్రత్యేకంగా మాట్లాడిన డీఈఓ వారి విద్యా సామర్థ్యాన్ని, పాఠ్యాంశాలపై అవగాహనను తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థినులకు గణిత సబ్జెక్టును స్వయంగా బోధించి పాఠ్యాంశాలను వివరించారు. గణితంలోని అంశాలను సులభంగా అర్థం చేసుకునే విధంగా బోధిస్తూ విద్యార్థినులను పలు ప్రశ్నలు అడిగి వారి సమాధానాలను పరిశీలించారు. పదో తరగతి పరీక్షలను దృష్టిలో ఉంచుకొని ఇప్పటి నుంచే ప్రణాళికాబద్ధంగా చదవాలని, ప్రతి సబ్జెక్టుపై పట్టు సాధించేలా నిరంతరం సాధన చేయాలని సూచించారు. ఉపాధ్యాయులు కూడా విద్యార్థుల సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేస్తూ పరీక్షలకు సమర్థవంతంగా సన్నద్ధం చేయాలని తెలిపారు.అనంతరం తెలకపల్లి మండల పరిధిలోని రాకొండ గ్రామంలో కొనసాగుతున్న కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని డీఈఓ సందర్శించారు. అక్కడి పాఠశాల పరిసరాలు, విద్యార్థినులకు కల్పిస్తున్న వసతి సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం తరఫున విద్యార్థినులకు అందించే బూట్లను పంపిణీ చేశారు. విద్యార్థినులతో ముఖాముఖిగా మాట్లాడి పాఠశాలలో ఎదురవుతున్న సమస్యలు, ఇబ్బందులు, వసతి సౌకర్యాలపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. విద్యార్థినులు తమ సమస్యలను స్వేచ్ఛగా తెలియజేయాలని, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులు చొరవ చూపాలని సూచించారు.కేజీబీవీ పాఠశాలల్లో చదువుకుంటున్న బాలికలకు విద్యతో పాటు ఆరోగ్యకరమైన వాతావరణం, పరిశుభ్రమైన వసతి గృహాలు, నాణ్యమైన భోజనం అందించడం అత్యంత ముఖ్యమని డీఈఓ తెలిపారు. విద్యార్థినులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూను తప్పనిసరిగా అమలు చేయాలని, భోజనం తయారీ, వడ్డింపు విషయంలో పరిశుభ్రత పాటించాలని స్పష్టం చేశారు. విద్యార్థినుల హాజరు, చదువులో పురోగతి, వసతి గృహాల నిర్వహణపై ఎప్పటికప్పుడు దృష్టి సారించాలని సూచించారు.పాఠశాలల్లో కేవలం విద్యాబోధనకే పరిమితం కాకుండా విద్యార్థినుల సమగ్ర అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా పదో తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థినులపై ప్రత్యేక దృష్టి సారించి మెరుగైన ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు, ప్రత్యేక అధికారులు సమన్వయంతో పనిచేయాలని డీఈఓ రమేష్ కుమార్ ఆదేశించారు.డిఈఓ వెంట జిల్లా టెస్ట్ బుక్ మేనేజర్ నరసింహులు, కేజీబీవీ పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు

ఘోర రోడ్డు ప్రమాదం... ఇద్దరు యువకులు దుర్మరణం



నాగర్ కర్నూల్,మన ప్రజాపక్షం:
నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలంలో ఘోర రోడ్డు ప్రమాదం సంబవించింది.హైదరాబాద్–శ్రీశైలం జాతీయ రహదారి 765పై ప్రమాదం జరిగింది. చెన్నారం–హాదీపూర్ మధ్య ఆదివారం రాత్రి ఘటన చేటు చేసుకుంది.బైక్‌పై వెళ్తున్న ఇద్దరు యువకులను వేగంగా వచ్చిన టవేరా వాహనం ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందారు.మృతులు బిజినపల్లి మండలం వెలుగొండకు చెందిన వంశీ, చేగుంటకు చెందిన మహేష్‌గా గుర్తించారు. ఉప్పునుంతల మండలం రాయిచెడు గ్రామంలో భవన నిర్మాణ మేస్త్రీలుగా ఆ యువకులు పనిచేస్తున్నట్టు తెలిసింది.వని ముగించుకుని తిరిగి వెళ్తుండగా మృత్యువాత పడినట్లు తెలిసింది.సమాచారం అందుకున్న అచ్చంపేట ఎస్సై నరేష్ ఘటనా స్థలానికి చేరుకుని ప్రమాద స్థలంలో ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. మృతదేహాలను అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ప్రమాదానికి కారణమైన టవేరా వాహనాన్ని పోలీసులు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు అచ్చంపేట పోలీసులు తెలిపారు.ఇద్దరు యువకుల మృతితో ఆయా గ్రామాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి.



అయ్యప్ప స్వాముల ఆధ్వర్యంలో మహా అన్నదానం

భక్తిశ్రద్ధలతో పూజలు.. పెద్ద సంఖ్యలో పాల్గొన్న భక్తులు

చిలుకూరు,మన ప్రజాపక్షం:
నారాయణపురం, పాలెఅన్నవరం గ్రామాల్లో అయ్యప్ప స్వాముల ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. పెదనాగు బండ వద్ద అయ్యప్ప స్వాముల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు, అయ్యప్ప మాలధారులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.కోలూరు మహాలక్ష్మి గురూజీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి స్వామివారికి భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు.అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారి ప్రసాదంగా అన్నదానాన్ని స్వీకరించారు.గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనగా, అయ్యప్ప స్వాములు, గ్రామ ప్రజలు సమిష్టిగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. భక్తి, సేవాభావంతో నిర్వహించిన ఈ మహా అన్నదాన కార్యక్రమం గ్రామంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

అన్ని నెట్ వర్క్ ఆసుపత్రుల్లో ఔట్ పేషెంట్ (ఓ పి) సేవలు అందించాలి

ప్రతి జిల్లాకు ఒక వెల్ నెస్ సెంటర్ ఏర్పాటు చేయాలి

పీఆర్సీ అమలు చేయాలి, పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

జనగామ,మన ప్రజాపక్షం:
తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ జనగామ జిల్లా కార్యవర్గ సమావేశం ఆదివారం నాడు స్థానిక ఉమాపతి భవన్,టిపిటిఎఫ్ జిల్లా కార్యాలయంలో జరిగింది.ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షుడు ఎన్ఎన్ రాజు అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా టిపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ ద్వారా అన్ని ఆసుపత్రిలో ఇంకా వైద్య సేవలు అందుబాటులోకి రాలేదని, ఉద్యోగ ఉపాధ్యాయులు వేతనం నుండి ప్రతి 1.5 శాతం చెల్లిస్తున్నప్పటికీ వైద్య సేవలు అందించడక పోవడం విచారకరమని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నెట్ వర్క్



ఆసుపత్రులకు చెల్లించవలసిన బాకాయిలను వెంటనే చెల్లించి వైద్య సేవలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని, అన్ని నెట్ వర్క్ ఆస్పత్రుల్లో ఎంప్లాయిస్ హెల్ కార్డు మీద ఔట్ పేషెంట్ వైద్య సేవలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా ప్రతి జిల్లాకు ఒక వెల్ నెస్ సెంటర్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షులు ఎన్ఎన్ రాజు, ప్రధాన కార్యదర్శి యం.డి అంకుశావళి మాట్లాడుతూ ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా పిఆర్సీ నివేదిక తెప్పించుకుని వెంటనే అమలు చేయాలని, సంవత్సరాల తరబడి పెండింగ్ లో ఉన్న సరెండర్ లీవు బిల్లులు, ఉద్యోగి పొదుపు చేసిన సొమ్ము జిపియఫ్, టిఎస్జీఎల్ఐ బిల్లులను వెంటనే చెల్లించాలని, పెన్షనర్ల బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు ఏ.రాజారెడ్డి, యు.శ్రీహరి, వజ్రయ్య, సత్యనారాయణ రెడ్డి, ఇమ్మడి అశోక్, శ్రీరామ్, లక్ష్మణ్ జీ, రాజేంద్ర కుమార్, శారద, వివిధ మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వరప్రసాద్, వీరారెడ్డి వెంకట్రాం నరసయ్య, వెంకటేశ్వర్లు కనకయ్య, బి.శ్రీనివాస్, మల్లారెడ్డి గిరీష్, కాశీం, రాజయ్య, నాగభూషణం లచ్చిరాం, జి.శ్రీనివాస్, పి.శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

అమిత్ షా పాదయాత్రకు బీజేపీ శ్రేణులు భారీ సంఖ్యలో తరలి వెళ్లాలి



చిలుకూరు,మన ప్రజాపక్షం:
కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆధ్వర్యంలో నవంబర్ 2న హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహం నుంచి ఎం.జె.మార్కెట్ వరకు నిర్వహించనున్న మహా పాదయాత్రకు చిలుకూరు మండలం నుంచి యువతీ యువకులు, బీజేపీ శ్రేణులు భారీగా తరలివెళ్లనున్నట్లు పార్టీ మండల అధ్యక్షుడు పారెల్లి మహేష్ తెలిపారు. మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభమయ్యే ఈ పాదయాత్రను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రాజ్యాంగ సంస్థలపై అనవసర ఆరోపణలు చేస్తూ వాటి ప్రతిష్ఠను దెబ్బతీస్తోందని విమర్శించారు. ఎన్నికల కమిషన్ నిష్పాక్షికతను ప్రశ్నించడం, దర్యాప్తు సంస్థలపై విమర్శలు చేయడం సరికాదన్నారు. నిరుద్యోగులకు ఇచ్చిన జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. రాజ్యాంగ సంస్థల పరిరక్షణకు, ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ నిర్వహిస్తున్న పాదయాత్రకు మండలంలోని అన్ని గ్రామాల నుంచి ప్రజలు, యువత పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు కొండ శ్రీనివాస్, రామినేని నరసింహ వర్మ, ఉపాధ్యక్షుడు తిప్పిరిశెట్టి బసవయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు బత్తిని శ్రీను, మోదుగు శ్రీనివాసరెడ్డి, కృష్ణారెడ్డి, వెంకటరెడ్డి, నాగచారి, దుస్సా వెంకటరాజు, బుడిగ వీరబాబు, కట్టెకొల్ల ఎంకన్న తదితరులు పాల్గొన్నారు.

పాపన్న స్ఫూర్తితో శ్రామిక రాజ్య స్థాపనకు కృషి చేయాలి

కల్లుగీత కార్మికుల హక్కుల సాధనకు ఐక్య ఉద్యమాలు అవసరం

కేజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.వి. రమణ

జనగామ, మన ప్రజాపక్షం:
బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న స్ఫూర్తితో శ్రామిక రాజ్య స్థాపనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం (కేజీకేఎస్) రాష్ట్ర అధ్యక్షుడు ఎం.వి. రమణ పిలుపునిచ్చారు.దేవరుప్పుల మండలం రాంబోజిగూడెం కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహావిష్కరణ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గ్రామంలో మహిళలు, యువకులు, గీత కార్మికులు డప్పు చప్పుళ్లు, కోలాటాలతో నిర్వహించిన ప్రదర్శన అనంతరం ఎం.వి. రమణ, బీసీ కమిషన్ సభ్యురాలు రంగు బాలలక్ష్మి, సుప్రజ హాస్పిటల్ ఎండీ డాక్టర్ శిగ విజయ్ కుమార్ గౌడ్ విగ్రహాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న చరిత్రను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కేజీకేఎస్ గత 15 ఏళ్లుగా అనేక కార్యక్రమాలు, పోరాటాలు నిర్వహించిందన్నారు. ఈ ఉద్యమాల ఫలితంగానే పాపన్న జయంతి, వర్ధంతి వేడుకలను అధికారికంగా నిర్వహించడం ప్రారంభమైందని తెలిపారు. రాష్ట్ర




ప్రభుత్వం హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై పాపన్న విగ్రహాన్ని ఆవిష్కరించడంతో పాటు పెండింగ్‌లో ఉన్న గీత కార్మికుల ఎక్స్‌గ్రేషియా నిధులు రూ.20 కోట్లు విడుదల చేసిందన్నారు. కల్లుగీత వృత్తి ఆధునీకరణ, ఉపాధి అవకాశాల పెంపునకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, గౌడులు రాజకీయాలకు అతీతంగా కార్మిక సంఘం ఉద్యమంలో భాగస్వాములు కావాలని కోరారు.బీసీ కమిషన్ సభ్యురాలు రంగు బాలలక్ష్మి మాట్లాడుతూ పాపన్న విగ్రహావిష్కరణతో మరుగునపడిన ఆయన చరిత్ర, వీరత్వం, పరిపాలనా దక్షతను గుర్తుచేసుకుంటున్నామన్నారు. పాపన్న స్ఫూర్తితో అన్ని వర్గాలు ఐక్యంగా ఉండి గ్రామ, రాష్ట్ర అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. గీత కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.సుప్రజ హాస్పిటల్ ఎండీ డాక్టర్ శిగ విజయ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ ఆధిపత్య భావజాలంతో కూడిన చరిత్ర రచనలో పాపన్న చరిత్రకు తగిన గుర్తింపు లభించలేదన్నారు. అయితే పల్లె కళారూపాలు, ఒగ్గు కళాకారులు, పగటి వేషాలు, యక్షగానం ద్వారా ప్రజల్లో పాపన్న చరిత్ర నిలిచిపోయిందని తెలిపారు. భవిష్యత్ తరాలకు ఆయన చరిత్రను విస్తృతంగా అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. తాటి చెట్టు నుంచి పడిపోయి గాయాలపాలైన గీత కార్మికులకు ఉచిత వైద్యం అందిస్తున్నానని, ఈ సేవలను భవిష్యత్తులోనూ కొనసాగిస్తానని ప్రకటించారు.కేజీకేఎస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బూడిద గోపి, వెంకట మల్లయ్య, హైకోర్టు న్యాయవాది రాంపల్లి శ్రీనివాస్, ఆర్టీఏ సభ్యుడు శిలువేరు అబి గౌడ్, కామారెడ్డిగూడెం సర్పంచ్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్ తదితరులు ప్రసంగించారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఫరీదుల ధనలక్ష్మి, కేజీకేఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు కుర్ర ఉప్పలయ్య, కమ్మగాని నాగన్న, మాచర్ల రఘురాములు, బండపల్లి శంకరయ్య, రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ సురుగు రాజేష్, మండల కార్యదర్శి ఉడుగుల ప్రభాకర్, జిల్లా కమిటీ సభ్యులు, సంఘం నాయకులు, గీత కార్మికులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



సంపూర్ణ రామాయణ పారాయణం ముగింపు వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి

తిమ్మాజిపేట,మన ప్రజాపక్షం:
తిమ్మాజిపేట మండలం నేరళ్లపల్లి గ్రామంలో సంపూర్ణ రామాయణ పారాయణం విజయవంతంగా పూర్తయిన సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలకు మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక పూజల్లో పాల్గొని గ్రామ ప్రజలందరికీ సుఖసంతోషాలు,ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు కలగాలని ప్రార్థించారు.రామాయణం మానవ జీవితానికి ఆదర్శప్రాయమైన మహోన్నత ఇతిహాసమని, శ్రీరాముని జీవితం సత్యం, ధర్మం, త్యాగం, న్యాయం, కర్తవ్యనిష్ఠ వంటి విలువలను ప్రతి ఒక్కరికీ బోధిస్తుందని పేర్కొన్నారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు గ్రామాల్లో భక్తిభావాన్ని పెంపొందించడంతో పాటు ప్రజల మధ్య ఐక్యత, సోదరభావాన్ని మరింత బలోపేతం చేస్తాయని తెలిపారు.ఈ పవిత్ర కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించిన నిర్వాహకులను, గ్రామ పెద్దలను, భక్తులను అభినందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, నిర్వాహకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



కల్లెం 'విజయ డెయిరీ' ఎన్నికల్లో బీజేపీ మద్దతుదారు నకిర్త స్వప్న ఘన విజయం!

జనగామ, మన ప్రజాపక్షం:
జనగామ జిల్లా లింగాలఘనపూర్ మండలం కల్లెం గ్రామంలో నిర్వహించిన 'విజయ డెయిరీ పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం' ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ మద్దతు తెలిపిన అభ్యర్థి నకిర్త స్వప్న–నాగరాజు డైరెక్టర్‌గా ఘన విజయం సాధించారు.అత్యంత ఉత్కంఠభరితంగా జరిగిన ఈ ఎన్నికల్లో గ్రామ పాల ఉత్పత్తిదారులు, ప్రజలు బీజేపీ మద్దతుదారులకే తమ పూర్తి మద్దతు ప్రకటిస్తూ అత్యధిక మెజారిటీతో గెలిపించారు. ?ఈ విజయం గ్రామంలో ప్రజలు మరియు పాల ఉత్పత్తిదారులు భారతీయ జనతా పార్టీ పై ఉంచిన నమ్మకానికి, అలాగే రాత్రింబవళ్ళు కష్టపడిన పార్టీ నాయకులు, కార్యకర్తల కష్టానికి లభించిన నిజమైన నిదర్శనమని పార్టీ వర్గాలు తెలిపాయి. బీజేపీ అభ్యర్థి విజయానికి సహకరించి, మద్దతుగా నిలిచిన కల్లెం గ్రామ ప్రజలకు, పాల ఉత్పత్తిదారులకు, పార్టీ నాయకులకు మరియు కార్యకర్తలకు లింగాలఘనపూర్ మండల బీజేపీ శాఖ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.?డైరెక్టర్‌గా నూతనంగా ఎన్నికైన నకిర్త స్వప్న--నాగరాజు కి మండల పార్టీ నాయకులు హృదయపూర్వక అభినందనలు మరియు శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక పాల ఉత్పత్తిదారుల సమస్యల పరిష్కారానికి, డెయిరీ అభివృద్ధికి మరియు పాడి రైతుల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తూ, వారి నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు.




ఢిల్లీలో 'ఓటు బచావో - దేశ్ బచావో' ర్యాలీలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

జనగామ, మన ప్రజాపక్షం
దేశ రాజధాని ఢిల్లీలో ఆదివారం టిపీసీసీ సమక్షంలో ఎఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ నాయకత్వంలో నిర్వహించిన "ఓటు బచావో – దేశ్ బచావో" కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర నాయకులు శ్రేణులతో కలిసి ఉత్సాహంగా పాల్గొన్నారు. ?తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు, టిపిసిసి ఎస్సీ సెల్ చైర్మన్ కవ్వంపల్లి సత్యనారాయణ, టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగాపురం ఇందిరా, డిసిసి జనగామ జిల్లా అధ్యక్షురాలు ధన్వంతి లక్ష్మీనారాయణ నాయక్ మరియు డిసిసి ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ వేముల మల్లేష్ మహారాజ్ పిలుపు మేరకు నాయకులు ఈ ర్యాలీలో భాగస్వాములయ్యారు.ఈ మహా ర్యాలీలో జనగామ జిల్లా ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ బొందుగుల కొమరయ్య మరియు డిసిసి ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి పులి శోభన్ ప్రత్యక్షంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగ పరిరక్షణకు, ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని నాయకులు స్పష్టం చేశారు.

ఫామ్‌హౌస్ రాజకీయాలకే పరిమితమా?
ఉద్యమకారుల త్యాగాలకు గుర్తింపు కల్పించే బాధ్యత లేదా?

అధికార, ప్రతిపక్ష పార్టీలు తమ వైఖరిని స్పష్టం చేయాలి!
మన ప్రజాపక్షం డెస్క్:తెలంగాణ రాష్ట్ర సాధన ఒక్కరి వల్లనో, ఒక్క రాజకీయ పార్టీ వల్లనో సాధ్యమైన విజయం కాదు. లక్షలాది ప్రజల సమష్టి పోరాటం, వేలాది మంది త్యాగాల ఫలితమే తెలంగాణ రాష్ట్రం. అలాంటి



ఉద్యమకారులు నేడు తమ గుర్తింపు, జీవన భద్రత కోసం మళ్లీ పోరాడాల్సిన పరిస్థితి రావడం బాధాకరం.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన ఉద్యమకారులు నేడు తమ త్యాగాలకు గుర్తింపు కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ, రాజకీయ నాయకుల చుట్టూ తిరగాల్సిన దుస్థితి ఎందుకు వచ్చింది? రాష్ట్రం సాధించిన ఘనతను తమ ఖాతాలో వేసుకునే నాయకులు, ఆ రాష్ట్రం కోసం జీవితాలను అంకితం చేసిన ఉద్యమకారుల బతుకులు బాగుచేసే బాధ్యత నుంచి ఎందుకు తప్పించుకుంటున్నారు? తెలంగాణ ఉద్యమం ఒక వ్యక్తి సొంత ఆస్తి కాదు. అది ఒక పార్టీకి పరిమితమైన రాజకీయ పోరాటం కూడా కాదు. విద్యార్థులు, యువకులు, ఉద్యోగులు, కార్మికులు, రైతులు, మహిళలు, కవులు, కళాకారులు, మేధావులు, కులవృత్తుల వారు ఇలా సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు భాగస్వాములైన మహోన్నత ప్రజా ఉద్యమం. తమ కుటుంబాలను, వ్యక్తిగత జీవితాలను పక్కనపెట్టి ప్రత్యేక రాష్ట్ర సాధనే లక్ష్యంగా వేలాది మంది పోరాడారు. అనేకమంది ప్రాణత్యాగాలు చేయగా, మరెంతోమంది కేసులు, అరెస్టులు, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నారు.వారి సమష్టి పోరాట ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించింది. కానీ రాష్ట్రం ఏర్పడి సంవత్సరాలు గడుస్తున్నా ఉద్యమకారుల జీవితాల్లో ఆశించిన మార్పు కనిపించడం లేదు.

ఒక్కరి వల్లే తెలంగాణ వచ్చిందా?

తెలంగాణ రాష్ట్రం తెచ్చింది నేనే అని చెప్పుకునే రాజకీయ నాయకులు ఒకసారి ఆత్మపరిశీలన చేసుకోవాలి. రాజకీయ నాయకత్వం ఉద్యమంలో ఒక భాగమైతే, గ్రామగ్రామాన ఉద్యమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి నిలబెట్టింది సామాన్య ప్రజలే.
విద్యార్థులు చదువులను పక్కనపెట్టారు. ఉద్యోగులు విధులను బహిష్కరించారు. కార్మికులు, రైతులు, మహిళలు రోడ్లపైకి వచ్చి పోరాడారు.అలాంటి సమష్టి త్యాగాలను విస్మరించి తెలంగాణ సాధనను ఒక్కరి ఖాతాలో వేసుకోవడం ఎంతవరకు సమంజసం? తెలంగాణ చరిత్రను గుర్తుచేసుకునే ప్రతి నాయకుడు ఆ చరిత్రను నిర్మించిన ఉద్యమకారుల జీవితాలను కూడా గుర్తు చేసుకోవాలి.

ఫామ్‌హౌస్ రాజకీయాలకే పరిమితమా?

తెలంగాణ రాష్ట్ర సాధనలో తమ పాత్రను గొప్పగా చెప్పుకునే నాయకులు, నేడు ఉద్యమకారులు ఎదుర్కొంటున్న సమస్యలపై కూడా అదే స్థాయిలో స్పందించాలి. ఫామ్‌హౌస్ రాజకీయాలు, అధికార పక్షంపై విమర్శలు, రాజకీయ ఆరోపణలకే పరిమితం కాకుండా ఉద్యమకారుల సంక్షేమంపై కూడా మాట్లాడాలి.ఉద్యమకారులకు గుర్తింపు, ఆర్థిక భరోసా, ఆరోగ్య రక్షణ, వారి కుటుంబాల భవిష్యత్తుపై స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలి. కేవలం సభలు, సమావేశాల్లో తెలంగాణ ఉద్యమ చరిత్రను ప్రస్తావించడం వల్ల బాధిత ఉద్యమకారుల కుటుంబాలకు న్యాయం జరగదు.

ప్రతిపక్ష పార్టీల మౌనానికి సమాధానం ఏమిటి?

గతంలో ఉద్యమకారులకు అండగా ఉంటామని, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పిన ప్రతిపక్ష నాయకులు నేడు ఈ అంశంపై తమ వైఖరిని స్పష్టం చేయాలి. అధికారంలో ఉన్నప్పుడు ఒక మాట, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మరో మాట ఎందుకు?ఉద్యమకారుల గుర్తింపు కోసం కమిటీలు, సమావేశాలు, హామీలు ఎన్ని వచ్చినా ఆచరణలో ఫలితం కనిపించకపోతే వాటి ప్రయోజనం ఏమిటి? హైకోర్టు ఉత్తర్వులు ఉన్నప్పటికీ గుర్తింపు ప్రక్రియలో జాప్యం ఎందుకు జరుగుతోంది? కమిటీల పేరుతో కాలయాపన జరుగుతోందన్న విమర్శలకు ప్రభుత్వం సమాధానం చెప్పాలి.ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీతో పాటు ఇతర రాజకీయ పార్టీలు కూడా ఉద్యమకారుల సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తాయా? గుర్తింపు కోసం పోరాడతాయా? లేక ఎన్నికల సమయంలో మాత్రమే తెలంగాణ ఉద్యమ చరిత్రను రాజకీయ ప్రయోజనాల కోసం ప్రస్తావిస్తాయా? ప్రజలకు స్పష్టత ఇవ్వాలి.

హామీలు కాదు.. ఉద్యమకారులకు తక్షణ న్యాయం కావాలి!

తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వం వెంటనే స్పష్టమైన గుర్తింపు మార్గదర్శకాలు రూపొందించి, పారదర్శకంగా గుర్తింపు ప్రక్రియ చేపట్టాలి. రాష్ట్రంలోని ఏ ప్రాంతానికి చెందిన ఉద్యమకారులైనా సులభంగా దరఖాస్తు చేసుకునేలా అధికారిక ఆన్‌లైన్ దరఖాస్తు విధానాన్ని ప్రారంభించాలి. దరఖాస్తుల పరిశీలనకు కాలపరిమితి విధించి అర్హులకు గుర్తింపు పత్రాలు అందించాలి.

ఉద్యమకారుల ప్రధాన డిమాండ్లు:

1. అర్హులైన ఉద్యమకారులకు తామ్రపత్రాలు అందించాలి.
2. 250 గజాల ఇంటి స్థలం కేటాయించాలి.
3. నెలకు రూ.25 వేల గౌరవ పెన్షన్ ఇవ్వాలి.
4. ఉద్యమకారులకు, వారి కుటుంబాలకు ఆరోగ్య బీమా కల్పించాలి.
5. ఉచిత ఆర్టీసీ ప్రయాణ సౌకర్యం కల్పించాలి.
6. అర్హులైన ఉద్యమకారులకు నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యత ఇవ్వాలి.
7. వారి కుటుంబాలకు ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలి.
8. వయోభారం, అనారోగ్యంతో బాధపడుతున్న ఉద్యమకారులకు ప్రత్యేక సంక్షేమ పథకాలు అమలు చేయాలి.

ఈ డిమాండ్లు కేవలం కాగితాలపై ఉండే హామీలుగా మిగలకూడదు. ప్రభుత్వ విధానంలో భాగంగా అమలు కావాలి.ఉద్యమకారుల బతుకులు బాగుపరిచే బాధ్యత ఎవరిది?ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన ఉద్యమకారులు, రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా తమ గుర్తింపు కోసం రోడ్లపైకి రావాల్సిన పరిస్థితి రావడం తెలంగాణ సమాజం ఆలోచించాల్సిన అంశం.ఉద్యమకారుల సమస్య అధికార, ప్రతిపక్షాల మధ్య రాజకీయ వివాదం కాదు. ఇది తెలంగాణ ఆత్మగౌరవానికి సంబంధించిన విషయం. ఉద్యమకారుల త్యాగాలను గుర్తించడం అంటే తెలంగాణ చరిత్రను గౌరవించడమే. వారి కుటుంబాలకు భరోసా కల్పించడం అంటే రాష్ట్ర సాధనలో భాగస్వాములైన ప్రజలకు గౌరవం ఇవ్వడమే.అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేసి, ఇచ్చిన హామీల అమలుకు కార్యాచరణ ప్రకటించాలి. ప్రతిపక్ష బీఆర్ఎస్‌తో పాటు ఇతర రాజకీయ పార్టీలు కూడా తమ వైఖరిని స్పష్టం చేసి ఉద్యమకారులకు న్యాయం జరిగేలా బాధ్యత వహించాలి.చివరిగా ఒక్కటే ప్రశ్న...తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన ఉద్యమకారులే నేడు అన్యాయానికి గురైతే, ఈ తెలంగాణ ఎవరి కోసం సాధించుకున్నట్లు?తెలంగాణ తెచ్చింది నేనే అని చెప్పుకోవడం గొప్ప కాదు. తెలంగాణ కోసం కొట్లాడిన ప్రతి ఉద్యమకారుడి జీవితంలో వెలుగు నింపినప్పుడే ఆ మాటకు నిజమైన అర్థం ఉంటుంది.మా బతుకులు రాజకీయ నాయకుల హామీలతో బాగుపడవు.మా త్యాగాలకు గుర్తింపు రావాలి.మా కుటుంబాలకు భరోసా కలగాలి. మా జీవితాలకు గౌరవం దక్కాలి.తెలంగాణ ఉద్యమకారుల సమస్యలపై ఇప్పటికైనా అధికార, ప్రతిపక్ష పార్టీలు నోరు విప్పాలి. మాటలతో కాదు.. చేతలతో తమ నిబద్ధతను నిరూపించుకోవాలి!



శ్రీనివాస్,టిజేపీ,అచ్చంపేట,నాగర్ కర్నూల్ జిల్లా.

ఓట్ చోరీకి వ్యతిరేకంగా ఢిల్లీలో కాంగ్రెస్ సమరభేరి

రాంలీలా మైదానంలో నిర్వహించిన భారీ కార్యక్రమంలో పాల్గొన్న పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



జనగామ, మన ప్రజాపక్షం
:దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణ, ఓటు హక్కు పవిత్రతను కాపాడాలనే లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఢిల్లీలోని చారిత్రాత్మక రాంలీలా మైదానంలో నిర్వహించిన ఓట్ చోరీ వ్యతిరేక కార్యక్రమంలో పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి, పీసీసీ అధ్యక్షులు, రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, సహచర ఎమ్మెల్యేలతో కలిసి ఆమె పాల్గొన్నారు. పాలకుర్తి నియోజకవర్గానికి చెందిన ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు సైతం ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత పవిత్రమైనదని, ప్రతి ఓటుకు సమాన విలువ ఉండాలని పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత ఉండాలని, ఓటర్ల జాబితాల్లో అక్రమాలకు తావులేకుండా చూడాలని డిమాండ్ చేశారు.ప్రజల తీర్పే ప్రజాస్వామ్యానికి పునాది అని, ఆ తీర్పును గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యతని స్పష్టం చేశారు. ఓటు హక్కు పరిరక్షణ, రాజ్యాంగ విలువల బలోపేతం కోసం కాంగ్రెస్ పార్టీ చేస్తున్న పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.రాంలీలా మైదానంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డితో పాటు పాలకుర్తి నియోజకవర్గ నాయకులు పాల్గొని కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమానికి సంఘీభావం తెలిపారు.

యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా న్యాయవాదుల కన్వీనింగ్ కమిటీ ఎన్నిక

కన్వీనర్‌గా సీనియర్ న్యాయవాది కలకుంట్ల జయ, కో-కన్వీనర్లుగా సంతోష, వెన్నెల ఏకగ్రీవం

నూతన కమిటీని శాలువాలతో సన్మానించిన 'ఐలు' రాష్ట్ర, జిల్లా నాయకులు

మహిళా న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పిలుపు





నవంబర్ 01,

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి : ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు) అనుబంధంగా యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా న్యాయవాదుల కన్వీనింగ్ కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా కమిటీ కన్వీనర్‌గా సీనియర్ మహిళా న్యాయవాది కలకుంట్ల జయ, కో-కన్వీనర్లుగా సంతోష, వెన్నెలలు ఎన్నికయ్యారు. ?అలాగే జిల్లా కమిటీ సభ్యులుగా కీమా సరసిజ, రేణుక, సౌమ్య, నాగారం సరిత, వసంత రాణి, భాగ్యశ్రీ, సుమన, కీర్తి, కొండమడుగు నాగమణిలను నియమించారు. ఈ సందర్భంగా ఎన్నికైన నూతన కమిటీ ప్రతినిధులను ఐలు రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు బొల్లెపల్లి కుమార్‌లు శాలువాలతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ... జిల్లా వ్యాప్తంగా ఉన్న న్యాయస్థానాలలో మహిళా న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి నూతన కమిటీ నిరంతరం కృషి చేయాలని ఆకాంక్షించారు. కోర్టు ప్రాంగణాల్లో మహిళా న్యాయవాదులకు అవసరమైన ప్రాథమిక మౌలిక సదుపాయాలు, ప్రత్యేక విశ్రాంతి గదులు, పరిశుభ్రమైన మరుగుదొడ్లు, రక్షణ చర్యలతో పాటు వృత్తిపరంగా వారికి సమాన అవకాశాలు లభించేలా కమిటీ బాధ్యులు చొరవ చూపాలని సూచించారు.

జర్నలిస్టుల గొంతుకగా టీయూడబ్ల్యూజే..
చిన్నగూడూరు మండల నూతన కమిటీ ఎన్నిక

అధ్యక్షుడిగా బోయిని నరేంద్ర ముదిరాజ్, ప్రధాన కార్యదర్శిగా గండి ప్రవీణ్

జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల కోసం ప్రాధాన్యతతో పనిచేస్తా: నరేంద్ర



నవంబర్ 01,

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి:
జర్నలిస్టుల ఐక్యతకు, హక్కుల పరిరక్షణకు వేదికగా నిలుస్తున్న తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే-ఐజేయు) చిన్నగూడూరు మండల నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. జర్నలిస్టుల వృత్తిపరమైన సమస్యల పరిష్కారం, సంక్షేమ కార్యక్రమాల అమలు, సంఘటిత శక్తిని పెంపొందించడమే లక్ష్యంగా నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. ఈ ఎన్నికల్లో మండల అధ్యక్షుడిగా బోయిని నరేంద్ర ముదిరాజ్ (ఆంధ్రప్రభ), ప్రధాన కార్యదర్శిగా గండి ప్రవీణ్ (ఆంధ్రజ్యోతి) ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా గునిగంటి మహేష్ (తొలివార్త), కోశాధికారిగా దుంపల శ్రీనివాస్ (తొలివెలుగు) ఎంపికయ్యారు. ముఖ్య సలహాదారులుగా భూపతి కాశయ్య గౌడ్ (తెలంగాణ ఎక్స్‌ప్రెస్), అనంతగిరి నాగయ్య (టైమ్స్ ఆఫ్ వార్త), గౌరవ అధ్యక్షుడిగా గడిపెల్లి శ్రీనివాస్ నియమితులయ్యారు. కార్యదర్శులుగా మాచర్ల ఉపేందర్ (మన తెలంగాణ), శ్రీరాం సాంబయ్య (వార్త), సభ్యుడిగా గడిపెల్లి సందీప్ (మన సాక్షి) ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి జిల్లా ప్రధాన కార్యదర్శి గడిపెల్లి శ్రీహరి, జిల్లా ఉపాధ్యక్షుడు ఉమాగాని మధు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారు మాట్లాడుతూ జర్నలిస్టులు ప్రజాస్వామ్య వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్నారని, వారి సమస్యలను పరిష్కరించేందుకు సంఘం నిరంతరం కృషి చేయాలని అన్నారు. ఐక్యతతో పనిచేస్తేనే జర్నలిస్టుల హక్కులను సాధించుకోవడం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. నూతన అధ్యక్షుడు బోయిని నరేంద్ర మాట్లాడుతూ తనకు అప్పగించిన బాధ్యతలను చిత్తశుద్ధితో నిర్వహిస్తానని తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన జిల్లా అధ్యక్షుడు సిహెచ్ శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గడిపెల్లి మధు, జిల్లా కమిటీ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మండలంలోని ప్రతి జర్నలిస్టుకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా యూనియన్ తరపున అండగా నిలుస్తానని భరోసా ఇచ్చారు. నూతన కమిటీ ఎన్నిక పట్ల జర్నలిస్టులు సంతోషం వ్యక్తం చేస్తూ అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి సహా నూతన కార్యవర్గ సభ్యులకు అభినందనలు తెలిపారు.




రాఘవపురం ధాన్యం కొనుగోలు కేంద్రం ఇన్‌ఛార్జ్‌గా సాయికుమార్‌ను తొలగించిన పీఏసీఎస్ డైరెక్టర్లు

పార్టీ మారలేదని, బీఆర్ఎస్ వాడవంటూ తొలగించారని ఆవేదన

కాంగ్రెస్ వారినే పెట్టుకుంటామంటూ డైరెక్టర్ల హుకుం

నను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని సాయికుమార్ విజ్ఞప్తి


పీఏసీఎస్ డైరెక్టర్లు బండ వీరమల్లయ్య, చాడ రాజు ఆదివారం రాఘవపురం గ్రామానికి చేరుకుని, కొనుగోలు

నవంబర్ 01,

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి : యాదాద్రి భువనగిరి జిల్లా, ఆలేరు మండలం రాఘవపురం గ్రామంలో రాజకీయ కక్షసాధింపు చర్యలు మొదలయ్యాయి. గ్రామంలో గత ఐదేళ్లుగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రం ఇన్‌ఛార్జ్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న మద్దెల సాయికుమార్‌ను పీఏసీఎస్ డైరెక్టర్లు అర్ధాంతరంగా తొలగించారు. వివరాల్లోకి వెళితే... ఇటీవల ఎన్నికైన కేంద్రం ఇన్‌ఛార్జ్ బాధ్యతల నుంచి వెంటనే తప్పుకోవాలని మద్దెల సాయికుమార్‌కు తేల్చిచెప్పారు. విధి నిర్వహణలో ఎలాంటి లోపాలు లేకపోయినా తనను ఎందుకు తొలగిస్తున్నారని సాయికుమార్ వారిని నిలదీయగా, "నువ్వు బీఆర్ఎస్ పార్టీ వాడివి, ఇక్కడ కాంగ్రెస్ పార్టీకి చెందిన వ్యక్తిని ఇన్‌ఛార్జ్‌గా పెట్టుకుంటాం" అంటూ ముఖం మీదే స్పష్టం చేసినట్లు బాధితుడు తెలిపారు. ఈ సందర్భంగా మద్దెల సాయికుమార్ పత్రికా ముఖంగా తన ఆవేదన వ్యక్తం చేస్తూ... గత ఐదు సంవత్సరాలుగా ఎలాంటి ఆరోపణలు లేకుండా నిష్పక్షపాతంగా రైతులకు సేవలందిస్తున్నానని తెలిపారు. రాజకీయ కారణాలతో అన్యాయంగా తొలగించడం సరైంది కాదని, రైతు శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని తనను తిరిగి ధాన్యం కొనుగోలు కేంద్రం ఇన్‌ఛార్జ్‌గా కొనసాగించాలని అధికారులను, ఉన్నతాధికారులను కోరారు.

పీడిత ప్రజల విముక్తి పోరాట యోధుడు కామ్రేడ్ పొట్ల రామనర్సయ్య: సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ

ఆలేరులో ఘనంగా కామ్రేడ్ రామనర్సయ్య 50వ వర్ధంతి సభ

చిత్రపటానికి పూలమాలలు వేసి, రెండు నిమిషాలు మౌనం పాటించి ఘన నివాళులు

బూటకపు ఎన్‌కౌంటర్లలో అమరులైన విప్లవకారుల త్యాగాలు చిరస్మరణీయం



నవంబర్ 01,

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి : నాలుగవ తరగతి మాత్రమే చదివినా సమాజాన్ని లోతుగా అధ్యయనం చేసి, భూస్వామ్య దోపిడీపై తిరుగుబాటు బావుటా ఎగరేసిన అట్టడుగు వర్గాల ఆశాజ్యోతి కామ్రేడ్ పొట్ల రామనర్సయ్య అని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్. జనార్ధన్ కొనియాడారు. కామ్రేడ్ రామనర్సయ్య అమరత్వానికి అర్ధశతాబ్దం (50 ఏళ్లు) పూర్తయిన సందర్భంగా ఆదివారం ఆలేరులోని పార్టీ కార్యాలయంలో జిల్లా కమిటీ ఆధ్వర్యంలో 50వ వర్ధంతి సభను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కామ్రేడ్ల చిత్రపటాలకు పూలమాలలు వేసి, రెండు నిమిషాలు మౌనం పాటించి విప్లవ జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆర్. జనార్ధన్ మాట్లాడుతూ... 1967-68లో నక్సల్బరీలో రగిలిన విప్లవ నిప్పురవ్వతో ఉత్తేజితుడై, సామాన్య కార్యకర్తగా పార్టీలోకి వచ్చిన రామనర్సయ్య అంచెలంచెలుగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శిగా ఎదిగారని గుర్తుచేశారు. పార్లమెంటరీ పంథా వైపు మళ్ళిన సీపీఐ, సీపీఎం విధానాలను వ్యతిరేకిస్తూ సాయుధ పోరాట పంథాను ఎంచుకున్నారన్నారు. 1976 అక్టోబర్ 31న హైదరాబాద్ మలక్‌పేటలో నిరాయుధులుగా ఉన్న పొట్ల రామనర్సయ్యతో పాటు ఆయన సహచరులు శ్రీపాద శ్రీహరి, గొట్టిముక్కల జానకిరాంరెడ్డి, కుమార్ (నారాయణ)లను పోలీసులు అక్రమంగా నిర్బంధించి, చిత్రహింసలకు గురిచేసి నవంబర్ 1న వరంగల్ జిల్లా చిలకలగుట్ట అడవుల్లో బూటకపు ఎన్‌కౌంటర్‌లో కాల్చి చంపారని ఆవేదన వ్యక్తం చేశారు. ?అనంతరం ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడాల భిక్షపతి మాట్లాడుతూ... నాటి బ్రిటిష్ పాలన మొదలుకొని నేటి బూర్జువా పాలకుల వరకు పీడిత ప్రజలు, రైతులు, కూలీలపై దోపిడీ నిరాటంకంగా కొనసాగుతూనే ఉందన్నారు. ఈ దోపిడీకి వ్యతిరేకంగా శ్రీకాకుళం, గోదావరి లోయ ప్రతిఘటన పోరాటాల స్ఫూర్తితో ప్రజలు లక్షలాది ఎకరాల భూములను స్వాధీనం చేసుకుని సాధించిన విజయాలు నేటికీ ఆదర్శనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ఇక్కిరి సహదేవ్, జిల్లా నాయకులు మామిడాల సోమయ్య, చిరబోయిన రాజయ్య, మామిడాల బాలమల్లేష్, పిన్నపురెడ్డి రాఘవరెడ్డి, మారుజోడు సిద్దేశ్వర్, సాదుల శ్రీకాంత్, కుర్రి సత్యనారాయణ, అయిల యాకయ్య, ఇక్కిరి బీరయ్య, గడ్డం మంకయ్య, ఆర్. ఉదయ్, మామిడాల ప్రవీణ్, ఊరడి రామచంద్రు, ఓరుగంటి మైసయ్య, తలారి వెంకటేష్, మామిడాల మహేష్, వడ్లకొండ బాలరాజు, కోలా సోములు, కాంద్రాజు రమేష్ తదితరులు పాల్గొన్నారు.



తిరుమలాపూర్‌లో ఘనంగా 16వ విడత సామాజిక తనిఖీ (సోషల్ ఆడిట్) గ్రామసభ

ఉపాధి హామీ పనుల నాణ్యత, కూలీల చెల్లింపులపై సమగ్ర పరిశీలన

ఆసరా పింఛన్ల పంపిణీపై వివరాలు సేకరించిన ఆడిట్ బృందం

గ్రామసభలో నివేదిక చదివి వినిపించిన బీఆర్‌పీ

నవంబర్ 01,

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి : యాదాద్రి భువనగిరి జిల్లా, తుర్కపల్లి మండల పరిధిలోని తిరుమలాపూర్ గ్రామపంచాయతీలో ఆదివారం 16వ విడత సామాజిక తనిఖీ (సోషల్ ఆడిట్) గ్రామసభను నిర్వహించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (వీబీ-జి-రామ్-జి) కింద గ్రామంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులను ఆడిట్ బృందం క్షేత్రస్థాయిలో పరిశీలించింది. పనుల నాణ్యతతో పాటు, పనుల్లో పాల్గొన్న కూలీలకు సకాలంలో వేతన చెల్లింపులు అందాయా లేదా అనే అంశాలపై వివరాలు సేకరించారు. అదేవిధంగా గ్రామంలో లబ్ధిదారులకు అందుతున్న ఆసరా పింఛన్ల పంపిణీపై కూడా ఆడిటింగ్ నిర్వహించారు. అనంతరం గ్రామ సర్పంచ్ అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభలో సోషల్ ఆడిట్ మండల స్థాయి ప్రతినిధి (బి.అర్.పి) తనిఖీ నివేదికను ప్రజలకు చదివి వినిపించారు. ఉపాధి పనుల్లో పారదర్శకత, జవాబుదారీతనం ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని, అర్హులైన ప్రతి కూలీకి పూర్తి స్థాయిలో పనిదినాలు కల్పించాలని సభలో చర్చించారు. ఈ గ్రామసభలో గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్, గ్రామ ప్రజాప్రతినిధులు, రైతులు, ఉపాధి హామీ కూలీలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

పోలీసుల విధులకు ఆటంకం.. ఇద్దరు యువకులు అరెస్ట్!

బ్లూకోల్ట్ కానిస్టేబుల్‌ను అడ్డుకుని దురుసు ప్రవర్తన..

రిమాండ్‌కు తరలించిన డోర్నకల్ పోలీసులు

నవంబర్ 01 (డోర్నకల్):
విధి నిర్వహణలో ఉన్న పోలీసు సిబ్బంది విధులకు ఆటంకం కలిగించిన ఇద్దరు యువకులను డోర్నకల్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. డోర్నకల్ పట్టణానికి చెందిన గూగులోత్ శ్రీరామ్, బదావత్ సునీల్ ఈ ఘటనలో నిందితులుగా ఉన్నారు. పోలీసుల వివరాల ప్రకారం.. బ్లూకోల్ట్ విధుల్లో ఉన్న కానిస్టేబుల్ కిషోర్‌ను ఇద్దరు యువకులు అడ్డుకుని, ఆయన పట్ల దురుసుగా ప్రవర్తించడంతో పాటు విధి నిర్వహణకు ఆటంకం కలిగించారు. ఈ ఘటనపై కానిస్టేబుల్ కిషోర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు ఇన్‌స్పెక్టర్ ఈ. చంద్రమౌళి ఆదేశాలతో ఎస్ఐ జె. ఝాన్సీ విచారణ చేపట్టి ఇద్దరినీ అదుపులోకి తీసుకున్నారు. అనంతరం న్యాయస్థానంలో హాజరుపరచగా న్యాయమూర్తి రిమాండ్ విధించారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ ఈ. చంద్రమౌళి మాట్లాడుతూ.. విధి నిర్వహణలో ఉన్న పోలీసులను అడ్డుకోవడం, వారి విధులకు ఆటంకం కలిగించడం చట్టవిరుద్ధమని పేర్కొన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులకు ప్రజలు సహకరించాలని, చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

అర్నాబ్ తుపాను నష్టంపై కేంద్ర బృందం పరిశీలన

'అర్నాబ్' తుపాను ఆంధ్రప్రదేశ్‌లో మిగిల్చిన నష్టాన్ని అంచనా వేసేందుకు కేంద్ర బృందం రాష్ట్రంలో పర్యటించింది. ఆదివారం కాకినాడ, పశ్చిమ గోదావరి జిల్లాల్లో ఈ బృందం క్షేత్రస్థాయిలో పర్యటించి పరిస్థితిని సమీక్షించింది. తుపాను వల్ల జరిగిన నష్టంపై కేంద్ర ప్రభుత్వానికి సమగ్ర నివేదిక సమర్పిస్తామని బృంద సభ్యులు ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. కేంద్ర హోంశాఖ జాయింట్ సెక్రటరీ చిత్తరంజన్ దాస్ నేతృత్వంలోని బృందం కాకినాడ జిల్లాలో పర్యటించింది. ఉప్పాడ తీర ప్రాంతం, కాకినాడ ఫిషింగ్ హార్బర్‌తో పాటు దెబ్బతిన్న ఉప్పాడ రహదారిని అధికారులు పరిశీలించారు. తాళ్లరేవు, పిఠాపురం, కాజులూరు మండలాల్లోని అరటి తోటలను, పోలేకుర్రు, కొలంక గ్రామాల్లో నీట మునిగిన వరి పొలాలను సందర్శించి నష్టాన్ని అంచనా వేశారు. ఫిషింగ్ హార్బర్‌లో పాడైన పడవలు, వలల గురించి మత్స్యకారులను అడిగి తెలుసుకున్నారు. ఇన్‌పుట్ సబ్సిడీ అందించి తమను ఆదుకోవాలని రైతులు కోరగా, సంభవించిన నష్టంపై పూర్తిస్థాయి నివేదిక ఇస్తామని అధికారులు తెలిపారు. ఈ పర్యటనలో రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ డైరెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా ఎస్పీ బిందుమాధవ్ తదితర అధికారులు పాల్గొన్నారు. మరో బృందం పశ్చిమ గోదావరి జిల్లాలోని ఆచంట, పాలకొల్లు, నరసాపురం నియోజకవర్గాల్లో పర్యటించింది. దెబ్బతిన్న పంటలు, ఆక్వా చెరువులు, కూలిపోయిన విద్యుత్ స్తంభాలను బృందం సభ్యులు క్షుణ్ణంగా పరిశీలించారు. నరసాపురం పట్టణంతో పాటు లిఖితపూడి, చినలంక, బియ్యపుతిప్ప వంటి గ్రామాల్లో జరిగిన నష్టాన్ని జిల్లా కలెక్టర్ నాగరాని కేంద్ర బృందానికి వివరించారు. అధికారులు రైతులు, మత్స్యకారులు, మహిళలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.



ఒకే ఇంట్లో 30 పాములు, 100 సర్పాల గుడ్లు- భయాందోళనలో కుటుంబ సభ్యులు!

ఏదైనా ఇంట్లో ఒకసారి లేదా రెండు సార్లు పాములు కనిపించడం సహజమే. ఇంటి చుట్టూ పరిసరాల కారణంగా, లేదంటే చెట్లు వల్ల సర్పాలు నివాస ప్రాంతంలోకి వచ్చేస్తుంటాయి. అయితే ఉత్తర్‌ప్రదేశ్‌లోని బాగ్‌పత్‌లోని ఓ ఇంట్లో మాత్రం అందుకు భిన్నం. ఆ ఇంట్లోకి సర్పాలు పదే పదే వచ్చేస్తున్నాయి. అంతేకాకుండా గుడ్లు పెట్టేస్తున్నాయి. దీంతో ఆ ఇంటి వాళ్లు, గామస్థులు తీవ్రంగా ఆందోళన చెందుతున్నారు. ఆ విష సర్పాలు తమను కాటేస్తాయని భయపడుతున్నారు.

అసలేం జరిగిందంటే?

బాగ్‌పత్‌లోని కహార్కా గ్రామానికి చెందిన కపిల్ త్యాగి ఇంట్లో గత ఎనిమిదేళ్లుగా పాములు కనిపిస్తున్నాయి. అయితే గత వారం రోజులుగా కపిల్ ఇంట్లో కనిపించే సర్పాల సంఖ్య భారీగా పెరిగింది. కేవలం ఈ ఏడు రోజుల్లోనే సుమారు 30 పాములను పట్టుకుని అడవిలో వదిలేశారు. తాజాగా 100 పాము గుడ్లు కూడా ఆ ఇంట్లో బయటపడటంతో కపిల్ కుటుంబంతో పాటు గ్రామస్థులందరూ తీవ్ర భయాందోళనకు గురయ్యారు. దీంతో కహార్కాలోని ఈ పాముల నిలయం ఇప్పుడు చుట్టుపక్కల గ్రామాల్లో చర్చనీయాంశమైంది.

తమ ఇంట్లో తరచుగా పాములు కనిపించడం పట్ల తీవ్ర భయాందోళన చెందుతున్నామని కపిల్ త్యాగి తెలిపారు. ఈ సర్పాలు నాగుపాము (కోబ్రా) జాతికి చెందినవని అన్నారు. గత ఎనిమిదేళ్లుగా తమ ఇంట్లో పాములు కనిపిస్తున్నాయని చెప్పారు. మొదట్లో సర్పాలు ఇంట్లో కనిపించడాన్ని సాధారణ విషయంగానే పరిగణించామని పేర్కొన్నారు. ఆ పాములను పట్టి అడవిలో వదిలేసేవాళ్లమని వెల్లడించారు. అయితే గత వారం రోజులుగా తమ ఇంట్లో ప్రతిరోజూ పాములు కనిపిస్తుండడంతో కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్థులు భయపడుతున్నారని వివరించారు. గత ఏడు రోజుల్లోనే 30 నాగు పాములను పట్టుకుని అడవిలో వదిలేసినట్లు స్పష్టం చేశారు.

బయటపట్ట 100 పాముల గుడ్లు

ఇంట్లోకి పాములు రావడం ఆగకపోవడంతో కపిల్ తన నివాసాన్ని తవ్వించాలని నిర్ణయించుకున్నాడు. అయితే ఇల్లు తవ్వుతుండగా సుమారు 100 పాము గుడ్లు బయటపడ్డాయి. ఈ ఘటన కపిల్ కుటుంబం ఆందోళనను మరింత పెంచింది. మరోవైపు ప్రతిరోజూ చిన్న నాగుపాములు బయటపడుతుండటంతో గ్రామంలో భయాందోళన నెలకొంది. తమ భద్రత కోసం కపిల్ కుటుంబ సభ్యులు రాత్రంతా మేల్కొనే ఉంటున్నారు. ఎప్పుడు ఏ పాము తమను కాటేస్తుందనోనని భయంతో బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు.

పోలీసులు, ఫారెస్ట్ అధికారులకు సమాచారం

తమ ఇంట్లో అధిక సంఖ్యలో పాముల కనిపించడంపై పోలీసులకు, అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు కపిల్ త్యాగి కుటుంబ సభ్యులు. ఈ సమాచారం అందుకున్న వెంటనే అటవీ శాఖ బృందం కహార్కా గ్రామంలోని కపిల్ త్యాగి ఇంటికి చేరుకుందని డీఎఫ్ఓ (ణఖీూ) వినోద్ కుమార్ తెలిపారు. ఇంట్లో ఉన్న పాములన్నింటినీ సురక్షితంగా పట్టుకుని, అడవిలో వదిలిపెట్టారని అన్నారు. అయితే జాగ్రత్తగా ఉండమని కపిల్ కుటుంబ సభ్యులకు అటవీ శాఖ అధికారులు సూచించారని వెల్లడించారు.

ఏసీలో ఐదు పాములు

కాగా, ఇటీవలే కేరళలోని తిరువనంతపురంలో ఓ ఇంట్లోని ఏసీలో ఐదు పాములు కనిపించిన ఘటన కలకలం రేపింది. శ్రీకార్యం ప్రాంతానికి చెందిన మాధవ్ ఆఫీస్ నుంచి ఇంటికి వచ్చాడు. అనంతరం బెడ్‌రూమ్ తలుపు తెరిచి చూడగా గదిలోని ఏసీ కింద భాగంలో ఏదో కదులుతున్నట్లు అనిపించింది. దగ్గరకు వెళ్లి పరిశీలించగా చిన్న శబ్దాలు వచ్చాయి. అది పాము అని అనుమానించిన మాధవ్ వెంటనే సర్ప యాప్ సాయంతో అటవీశాఖ అధికారులకు సమాచారం ఇచ్చాడు. అక్కడకు చేరుకున్న స్నేక్ క్యాచర్ ఏసీ టెక్నీషియన్ సాయంతో దాన్ని ఓపెన్ చేశాడు. అందులో ఐదు పాములు కనిపించాయి. దాదాపు గంటన్నర పాటు శ్రమించి నాలుగింటిని బయటకు తీశాడు. ఓ సర్పం మాత్రం పైపు మార్గంలో బయటకు వెళ్లిపోయింది. అయితే, ఆ సర్పాలు విషపూరితం కాదని అధికారులు నిర్ధరించడంతో మాధవ్ కుటుంబీకులు ఊపిరి పీల్చుకున్నారు. ఇంటికి ఆనుకొని చెట్టు కొమ్మలు ఉన్నాయని, ఏసీ పైపు మార్గం ద్వారా అవి లోపలికి ప్రవేశించి ఉండొచ్చని అధికారులు చెప్పారు

నవంబర్‌లో భానుడి భగభగలే

దేశవ్యాప్తంగా సాధారణం కంటే అధిక ఉష్ణోగ్రతలు.. తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం

నవంబర్ 01:

నవంబర్ నెలలోనూ దేశవ్యాప్తంగా ఎండల తీవ్రత కొనసాగే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) అంచనా వేసింది. దేశంలోని చాలా ప్రాంతాల్లో సాధారణం కంటే అధిక గరిష్ఠ, కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యే సూచనలు ఉన్నాయని వెల్లడించింది. మరోవైపు ఈ నెలలో వర్షపాతం సాధారణం కంటే తక్కువగా ఉండొచ్చని తెలిపింది. ముఖ్యంగా తెలంగాణలో అక్టోబర్‌లో ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా వర్షపాతం లోటు నమోదైంది. నవంబర్‌లోనూ అధిక పగటి ఉష్ణోగ్రతలు, తక్కువ వర్షపాతం ఉండే అవకాశం ఉందని ఐఎండీ అంచనా వేస్తోంది.

దేశవ్యాప్తంగా తక్కువ వర్షపాతం అంచనా:

నవంబర్ నెలలో దేశవ్యాప్తంగా దీర్ఘకాలిక సగటు వర్షపాతంలో 77 శాతం మాత్రమే నమోదయ్యే అవకాశం ఉందని ఐఎండీ పేర్కొంది. 1971-2020 గణాంకాల ప్రకారం నవంబర్‌లో దేశ సగటు దీర్ఘకాలిక వర్షపాతం 29.7 మిల్లీమీటర్లు. దేశంలోని చాలా ప్రాంతాల్లో సాధారణం కంటే తక్కువ వర్షాలు కురిసే



సూచనలు ఉన్నాయని తెలిపింది. హిమాలయ ప్రాంతాల దిగువన గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణ స్థాయిలో లేదా కొంత తక్కువగా ఉండొచ్చని, మధ్య, తూర్పు భారతదేశంలోని కొన్ని ప్రాంతాల్లో కనిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణ స్థాయిలో లేదా అంతకంటే తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని అంచనా వేసింది.

తెలంగాణలో 24 శాతం వర్షపాతం లోటు:

తెలంగాణలో జూన్ 1 నుంచి అక్టోబర్ 31 వరకు సాధారణంగా 830.7 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా, 628.2 మిల్లీమీటర్లు మాత్రమే నమోదైంది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా 24 శాతం లోటు ఏర్పడింది. అక్టోబర్ నెలలో సాధారణ వర్షపాతంతో పోలిస్తే దాదాపు 86 శాతం లోటు నమోదైనట్లు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, ప్రణాళికా సంఘం గణాంకాలు వెల్లడిస్తున్నాయి. జిల్లాలవారీగా జోగులాంబ గద్వాలలో 50 శాతం, నారాయణపేటలో 44 శాతం, నల్గొండ, నాగర్‌కర్నూల్‌లో 42 శాతం, హనుమకొండలో 41 శాతం, మేడ్చల్-మల్కాజిగిరిలో 39 శాతం, హైదరాబాద్‌లో 34 శాతం వర్షపాతం లోటు నమోదైంది.

బలపడనున్న ఎల్‌నినో ప్రభావం:

పసిఫిక్ మహాసముద్రంలో ఎల్‌నినో పరిస్థితులు నవంబర్, డిసెంబర్ నెలల్లో మరింత బలపడే అవకాశం ఉందని వాతావరణ నమూనాలు సూచిస్తున్నాయి. ఎల్‌నినో ప్రభావం ప్రపంచవ్యాప్తంగా ఉష్ణోగ్రతల పెరుగుదలకు కారణమయ్యే అవకాశం ఉంది. ఈ ఏడాది అక్టోబర్‌లో దేశ సగటు గరిష్ఠ ఉష్ణోగ్రత 32.43 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైంది. 1901 తర్వాత అక్టోబర్ నెలలో నమోదైన అత్యధిక సగటు గరిష్ఠ ఉష్ణోగ్రత ఇదేనని ఐఎండీ వెల్లడించింది. నవంబర్ మొదటి వారంలో తెలంగాణలోని పలు ప్రాంతాల్లో వర్షాలు, ఉరుములు, మెరుపులతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉందని తెలిపింది. అయితే ఈ వర్షాలు రాష్ట్రంలో ఇప్పటికే ఏర్పడిన లోటును ఎంతవరకు భర్తీ చేస్తాయన్నది చూడాల్సి ఉంది.

రంగు మారే టమోటా మొక్కలతో రైతులకు ముందస్తు హెచ్చరికలు.. నత్రజని లోపాన్ని గుర్తించే కొత్త సాంకేతికత!

కార్నెల్ యూనివర్సిటీ శాస్త్రవేత్తల ఆవిష్కరణ.. అవసరమైన చోటే ఎరువుల వినియోగానికి అవకాశం

నవంబర్ 01:

వ్యవసాయంలో ఎరువుల వినియోగాన్ని తగ్గించి, పంటలకు అవసరమైన పోషకాలను కచ్చితంగా గుర్తించేందుకు అమెరికాలోని కార్నెల్ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు వినూత్న సాంకేతికతను అభివృద్ధి చేశారు. నేలలో నత్రజని (నైట్రోజన్) శాతం తగ్గినప్పుడు రంగు మారి రైతులకు సంకేతాలు ఇచ్చే జన్యుమార్పిడి టమోటా మొక్కలను రూపొందించారు. వీటికి 'రెడ్ అలర్ట్' అని పేరు పెట్టారు. నత్రజని లభ్యత తగ్గగానే ఈ మొక్కలు ఎరుపు-ఊదా రంగులోకి మారుతాయి. ప్రస్తుతం న్యూయార్క్‌లోని పరిశోధనా వ్యవసాయ క్షేత్రంలో వీటిని పరీక్షిస్తున్నారు.

బీట్‌రూట్ వర్ణద్రవ్యంతో సంకేతాలు

సాధారణంగా మొక్కల్లో నత్రజని లోపిస్తే ఆకులు పసుపు రంగులోకి మారుతాయి. అయితే ఆ మార్పును గుర్తించే సమయానికి పంటపై ప్రభావం పడే అవకాశం ఉంటుంది. ఈ సమస్యను అధిగమించేందుకు రూపొందించిన రెడ్ అలర్ట్ మొక్కల్లో నత్రజని లభ్యత తగ్గినప్పుడు బీట్‌రూట్‌లో ఉండే 'బెటానిన్' అనే ఎరుపు-ఊదా వర్ణద్రవ్యం ఉత్పత్తి అవుతుంది. దీంతో మొక్క రంగు మారడం



ద్వారా నేలలో పోషకాల కొరతను ముందుగానే గుర్తించే వీలుంటుంది.

ఎరువుల వృథాను అరికట్టే అవకాశం

ఈ టమోటా మొక్కలను ఆహారంగా లేదా విక్రయానికి కాకుండా, పొలంలో నత్రజని లభ్యతను తెలియజేసే సూచిక మొక్కలుగా ఉపయోగించనున్నారు. సాధారణ పంటల మధ్య అక్కడక్కడ వీటిని నాటడం ద్వారా ఏ ప్రాంతంలో ఎరువుల అవసరం ఉందో గుర్తించవచ్చు. రైతులు అవసరానికి మించి నత్రజని ఎరువులు వినియోగించడం వల్ల ఖర్చులు పెరగడంతో పాటు నీటి కాలుష్యం వంటి పర్యావరణ సమస్యలు ఏర్పడుతున్నాయి. ఈ సాంకేతికత విజయవంతమైతే అవసరమైన చోట మాత్రమే ఎరువులు వినియోగించి ఖర్చులు, వృథాను తగ్గించే అవకాశం ఉంటుంది.

క్షేత్రస్థాయిలో పరీక్షలు

ఈ మొక్కల పనితీరును అంచనా వేసేందుకు శాస్త్రవేత్తలు డ్రోన్లు, ప్రత్యేక స్పెక్ట్రోమీటర్ల సాయంతో ఆకుల రంగులో వచ్చే మార్పులను పరిశీలిస్తున్నారు. వేర్వేరు వాతావరణ పరిస్థితులు, వర్షాలు, తెగుళ్ల ప్రభావంలోనూ ఇవి కచ్చితమైన సంకేతాలు ఇస్తాయా అనే అంశంపై పరీక్షలు కొనసాగుతున్నాయి. పరిశోధనలు విజయవంతమైతే వ్యవసాయంలో ఎరువుల సమర్థ వినియోగానికి ఈ సాంకేతికత ఉపయోగపడే అవకాశం ఉంది.

అందరినీ మెప్పించడం నా పని కాదు.. వైభవ్ ఎంపికపై గంభీర్ ఘాటు వ్యాఖ్యలు!

జట్టులో ప్రతిభావంతులైన ఆటగాళ్లు ఎంతోమంది ఉన్నారు..

నిలకడగా రాణిస్తున్న సీనియర్లకు మరిన్ని అవకాశాలు ఇవ్వాలి

నవంబర్ 01:

న్యూజిలాండ్‌తో జరిగిన ఐదో, ఆఖరి టీ20 మ్యాచ్‌లోనూ 15 ఏళ్ల యువ ఆటగాడు వైభవ్ సూర్యవంశీకి భారత తుది జట్టులో చోటు దక్కకపోవడం చర్చనీయాంశంగా మారింది. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో భారత్ ఇప్పటికే 3-1తో ఆధిక్యంలో ఉండగా, చివరి మ్యాచ్‌లోనూ జట్టు యాజమాన్యం వైభవ్‌ను పక్కనపెట్టి రెగ్యులర్



ఆటగాళ్లతోనే బరిలోకి దిగింది. ఈ సిరీస్‌లో అతడికి కేవలం రెండు మ్యాచ్‌ల్లో మాత్రమే ఆడే అవకాశం లభించింది.వైభవ్‌ను తుది జట్టులోకి తీసుకోకపోవడంపై వస్తున్న విమర్శలకు భారత హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ స్పందించారు. "అందరినీ సంతోషపెట్టడం నా బాధ్యత కాదు. సరైన నిర్ణయాలు తీసుకోవడమే నా పని. అందరికీ నచ్చే ప్రజాదరణ పొందిన నిర్ణయాలు తీసుకోవడం కాదు. డ్రెస్సింగ్ రూమ్‌లోని ఆటగాళ్లకు జట్టు యాజమాన్యం తమకు అండగా ఉందనే భరోసా కల్పించడం ముఖ్యం" అని స్పష్టం చేశారు.భారత జట్టులో ప్రతిభావంతులైన ఆటగాళ్లు ఎంతోమంది ఉన్నారని, అయితే చాలాకాలంగా నిలకడగా రాణిస్తున్న ఆటగాళ్లకు మరిన్ని అవకాశాలు ఇవ్వడం అవసరమని గంభీర్ పేర్కొన్నారు. ఆటగాళ్ల ఎంపికలో బయటి ఒత్తిళ్లు, సోషల్ మీడియా విమర్శలను పరిగణనలోకి తీసుకోకుండా జట్టు ప్రయోజనాలకు అనుగుణంగానే నిర్ణయాలు తీసుకుంటామని ఆయన వ్యాఖ్యల ద్వారా స్పష్టం చేశారు.

జీఎస్టీ వసూళ్లలో సరికొత్త రికార్డు..అక్టోబర్‌లో రూ.2.31 లక్షల కోట్లు!

గత ఏడాదితో పోలిస్తే 23 శాతం వృద్ధి.. నికర వసూళ్లు రూ.2.03 లక్షల కోట్లు

నవంబర్ 01:

దేశంలో వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) వసూళ్లు అక్టోబర్ నెలలో సరికొత్త రికార్డు సృష్టించాయి. గత ఏడాది ఇదే నెలతో పోలిస్తే 23 శాతం వృద్ధితో స్థూల జీఎస్టీ వసూళు రూ.2.31 లక్షల కోట్లకు పైగా నమోదయ్యాయి. దేశీయ విక్రయాలు, వస్తు దిగుమతులు పెరగడం ఈ వృద్ధికి ప్రధాన కారణాలుగా నిలిచాయి.ప్రభుత్వ గణాంకాల ప్రకారం దేశీయ లావాదేవీల ద్వారా రూ.1.59 లక్షల కోట్లకు పైగా జీఎస్టీ వసూలైంది. ఇది గత ఏడాదితో పోలిస్తే 16 శాతం అధికం. దిగుమతులపై పన్ను వసూళ్లు 42 శాతం పెరిగి రూ.72,246 కోట్లకు చేరాయి. మొత్తం వసూళ్లలో కేంద్ర జీఎస్టీ రూ.42,935 కోట్లు, రాష్ట్రాల జీఎస్టీ రూ.51,340 కోట్లు, సమీకృత జీఎస్టీ రూ.1.37 లక్షల కోట్లకు పైగా నమోదయ్యాయి.అక్టోబర్‌లో రీఫండ్లు 6.5 శాతం పెరిగి రూ.27,934 కోట్లకు చేరాయి. వీటిని మినహాయించిన తర్వాత నికర జీఎస్టీ వసూళ్లు 26 శాతం వృద్ధితో రూ.2.03 లక్షల కోట్లను దాటాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి అక్టోబర్ వరకు స్థూల జీఎస్టీ వసూళ్లు 13.2 శాతం పెరిగి రూ.14.77 లక్షల కోట్లకు



పైగా నమోదయ్యాయి. ఇదే కాలంలో నికర వసూళ్లు 13 శాతం వృద్ధితో రూ.12.69 లక్షల కోట్లకు చేరినట్లు ప్రభుత్వ గణాంకాలు వెల్లడించాయి.





మోదీని ఓడించేందుకు మా వానరసైన్యం సిద్ధం: సీఎం రేవంత్ రెడ్డి

నవంబర్ 01, సెంట్రల్ డెస్క్:
కేంద్రంలో మరోసారి అధికారంలోకి రావడమే లక్ష్యంగా బీజేపీ ఓటర్ల జాబితాలో అక్రమాలకు పాల్పడుతోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియ (ఎస్ఐఆర్) పేరుతో పేదల ఓట్లను తొలగిస్తున్నారని విమర్శించారు. ప్రధాని నరేంద్ర మోదీ దేశ ప్రయోజనాల కంటే తన అధికారాన్ని కాపాడుకోవడానికే ప్రాధాన్యం ఇస్తున్నారని వ్యాఖ్యానించారు.ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో మాట్లాడిన రేవంత్‌రెడ్డి.. ఓట్ల తొలగింపుపై ప్రతిపక్షాలు పోరాటాన్ని ఉధృతం చేస్తాయని స్పష్టం చేశారు. మోదీని రావణుడితో పోలుస్తూ, ఆయనను ఓడించేందుకు తమ వానర సైన్యం సిద్ధంగా ఉందని వ్యాఖ్యానించారు. ఢిల్లీలోని రాంలీలా మైదానంలో ఓట్ల చోరీకి వ్యతిరేకంగా పోరాటం సాగిస్తామని తెలిపారు. ప్రజాస్వామ్యాన్ని, ఓటు హక్కును కాపాడేందుకు ప్రతిపక్షాలన్నీ ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.దేశవ్యాప్తంగా ఇప్పటికే సుమారు మూడున్నర కోట్ల ఓట్లు తొలగించారని రేవంత్‌రెడ్డి ఆరోపించారు. రాబోయే రోజుల్లో మరో 20 కోట్ల ఓట్లు తొలగించే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ పారదర్శకంగా జరగాలని, అర్హులైన ఓటర్ల పేర్లు తొలగిపోకుండా ఎన్నికల సంఘం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఓట్ల తొలగింపుపై ప్రతిపక్షాలు చేస్తున్న పోరాటాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి, ఓటు హక్కు పరిరక్షణ కోసం కేంద్ర ప్రభుత్వంపై రాజకీయ పోరాటం కొనసాగిస్తామని వెల్లడించారు.

కాంగోలో ఎబోలా మహమ్మారి బీభత్సం..

5 వేల మందికి పైగా మృతి, 10 వేలకుపైగా కేసులు!

నవంబర్ 01, సెంట్రల్ డెస్క్:



ఆఫ్రికా దేశమైన కాంగోలో ఎబోలా వైరస్ వ్యాప్తి తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఈ మహమ్మారి కారణంగా ఇప్పటివరకు 5 వేల మందికి పైగా మరణించగా, ఎనిమిది ప్రావిన్సుల్లో 10,300కు పైగా కేసులు నమోదైనట్లు అక్కడి ప్రభుత్వం వెల్లడించినట్లు సమాచారం. వైరస్ వ్యాప్తి రోజురోజుకూ పెరుగుతుండటంతో ఆరోగ్యశాఖ అధికారులు అప్రమత్తమై నియంత్రణ చర్యలు చేపడుతున్నారు.ఈ ఏడాది మే నెలలో కాంగోలో ప్రారంభమైన వైరస్ వ్యాప్తి క్రమంగా ఇతర ప్రాంతాలకు విస్తరించినట్లు కథనంలో పేర్కొన్నారు. ఆగస్టు నాటికి పరిస్థితి తీవ్రరూపం దాల్చిందని, నమోదైన కేసుల్లో మరణాల రేటు 48.6 శాతంగా ఉన్నట్లు అధికారులు వెల్లడించారని సమాచారం. దీంతో వైరస్ నియంత్రణ అక్కడి ప్రభుత్వానికి పెద్ద సవాలుగా మారింది.కాంగోతో పాటు కెన్యా, నైజీరియా, ఉగాండా దేశాల్లోనూ ఎబోలా కేసులు వెలుగుచూసినట్లు కథనం పేర్కొంది. అంతర్జాతీయంగా వైరస్ వ్యాప్తిపై నిఘా పెంచాల్సిన అవసరం ఏర్పడింది. ముఖ్యంగా దేశాల మధ్య ప్రయాణాల నేపథ్యంలో వైరస్ ఇతర ప్రాంతాలకు విస్తరించకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాల్సిన పరిస్థితి నెలకొంది.ఎబోలా సోకిన వారిలో జ్వరం, తీవ్రమైన నీరసం, కండరాల నొప్పులు, తలనొప్పి, వాంతులు, విరేచనాలు వంటి లక్షణాలు కనిపించవచ్చు. బాధితుల రక్తం, శరీర ద్రవాలతో ప్రత్యక్ష సంబంధం ద్వారా వైరస్ వ్యాపించే ప్రమాదం ఉంది. అందువల్ల అనుమానిత లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని, బాధితులతో రక్షణ లేకుండా ప్రత్యక్ష సంబంధం పెట్టుకోవద్దని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.వైరస్ వ్యాప్తిని అరికట్టేందుకు అనుమానిత కేసులను గుర్తించడం, బాధితులకు చికిత్స అందించడం, వైద్య సదుపాయాలను పెంచడం, ప్రజల్లో అవగాహన కల్పించడం కీలకంగా మారాయి.

కళ్లతో కాదు.. మెదడుతోనే చూపు!
అంధులకు దృష్టిని అందించే దిశగా న్యూరాలింక్ ప్రయోగాలు



బ్లైండ్‌సైట్‌తో చూపు పునరుద్ధరణ లక్ష్యం..
టెలిపతి ద్వారా ఆలోచనలతోనే కంప్యూటర్ నియంత్రణ

నవంబర్ 01:
కళ్లు కనిపించకపోయినా ప్రపంచాన్ని చూడటం, చేతులు కదలకపోయినా కేవలం ఆలోచనలతో కంప్యూటర్‌ను నియంత్రించడం.. సైన్స్‌ఫిక్షన్‌లా అనిపించే ఈ ఆలోచనలను నిజం చేసే దిశగా ఎలాన్ మస్క్‌కు చెందిన న్యూరాలింక్ సంస్థ పరిశోధనలు చేస్తోంది. మెదడు-కంప్యూటర్ అనుసంధాన సాంకేతికతలో భాగంగా 'బ్లైండ్‌సైట్', 'టెలిపతి' అనే రెండు ప్రయోగాత్మక విధానాలను అభివృద్ధి చేస్తోంది.

బ్లైండ్‌సైట్‌తో చూపు పునరుద్ధరణ లక్ష్యం
కళ్లు లేదా దృష్టి నాడి దెబ్బతినడం వల్ల చూపు కోల్పోయిన వారికి దృశ్య సమాచారాన్ని నేరుగా మెదడుకు చేరవేయడం బ్లైండ్‌సైట్ ప్రధాన ఉద్దేశం. ఈ విధానంలో కెమెరా ద్వారా సేకరించిన దృశ్యాలను డిజిటల్ సంకేతాలుగా మార్చి, మెదడులో అమర్చే ప్రత్యేక ఇంప్లాంట్‌కు పంపిస్తారు. ఆ ఇంప్లాంట్ మెదడులోని దృష్టికి సంబంధించిన భాగాన్ని విద్యుత్ సంకేతాలతో ఉత్తేజితం చేయడం ద్వారా దృశ్య అనుభూతిని కలిగించాలన్నది పరిశోధకుల ఆలోచన. అయితే ఈ విధానం ద్వారా సాధారణ చూపుకు సమానమైన అనుభూతి కలుగుతుందా అన్నది ఇంకా నిర్ధారణ కాలేదు.

పుట్టుకతో అంధులకూ ప్రయోజనం ఉంటుందా?
పుట్టుకతోనే అంధులైన వారికి కూడా ఈ సాంకేతికత ఉపయోగపడే అవకాశం ఉందని ఎలాన్ మస్క్ గతంలో పేర్కొన్నారు. అయితే ఇందుకు మెదడులోని విజువల్ కార్టెక్స్ సక్రమంగా పనిచేయడం కీలకం. 2024 సెప్టెంబర్‌లో అమెరికా ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ (ఎఫ్‌డీఏ) బ్లైండ్‌సైట్‌కు 'బ్రేక్‌త్రూ డివైజ్' హోదా ఇచ్చింది. ఈ గుర్తింపు పరిశోధన, సమీక్ష ప్రక్రియను వేగవంతం చేయడానికి ఉద్దేశించినదే తప్ప, ప్రజల వినియోగానికి అనుమతి లభించినట్లు కాదు. మనుషుల్లో చూపు పునరుద్ధరణ విజయవంతమైనట్లు నిరూపిత ఫలితాలు ఇంకా లేవు.

టెలిపతి.. ఆలోచనలతోనే కంప్యూటర్ నియంత్రణ
న్యూరాలింక్ అభివృద్ధి చేస్తున్న మరో సాంకేతికత టెలిపతి. పక్షవాతం లేదా ఇతర నాడీ సంబంధిత సమస్యలతో చేతులు, కాళ్లు కదపలేని వారికి ఇది ఉపయోగపడేలా రూపొందిస్తున్నారు. మెదడులో అమర్చిన చిప్ ద్వారా కదలికలకు సంబంధించిన నాడీ సంకేతాలను గుర్తించి, వాటిని కంప్యూటర్ ఆదేశాలుగా మారుస్తారు. దీంతో చేతులతో మౌస్‌ను పట్టుకోకుండానే కర్సర్‌ను కదపడం, క్లిక్ చేయడం వంటి పనులు చేయవచ్చు.

క్లినికల్ ట్రయల్స్‌లో ముందడుగు
న్యూరాలింక్ వివరాల ప్రకారం, తొలి వ్యక్తికి 2024 జనవరిలో బ్రెయిన్ ఇంప్లాంట్ అమర్చారు. 2026 జనవరి 28న విడుదల చేసిన సంస్థ అప్‌డేట్ ప్రకారం ప్రపంచవ్యాప్తంగా 21 మంది క్లినికల్ ట్రయల్స్‌లో పాల్గొంటున్నారు. వీరిలో కొందరు ఆలోచనల సాయంతో కంప్యూటర్ కర్సర్‌ను కదపడం, క్లిక్ చేయడం, సందేశాలు పంపడం, ఆటలు ఆడటం వంటి పనులు చేస్తున్నారు. అయితే ఇవి ప్రయోగ దశలో సాధించిన ఫలితాలే తప్ప, సాంకేతికత పూర్తిస్థాయిలో అందరికీ అందుబాటులోకి వచ్చినట్లు కాదు. భద్రత, పనితీరు, దీర్ఘకాలిక ప్రభావాలపై మరిన్ని పరిశోధనలు అవసరం.

మన ప్రజాపక్షం